VISALAA... AWADA ... Regd No H 205

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 355] విజయవాడ • 16-3-1965 మంగళవారం [6 పేజీలు 8 పై

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

కావలెను

ఇద్దరు రీటచింగ్ వర్కర్లు నలుగురు డార్క్‌రూమ్ వర్కర్లు కావలెను పనితనమును బట్టి తగినవేతనము యివ్వబడును 17-3 65 తేదీలోపల మీ వర్క్ చూపించవలెను సెలక్టు అయినవారు వెంటనే ఉద్యోగములో చేరుటకు సిద్ధముగా వుండవలెను

మోహన్ స్టూడియో,
మున్సిపల్ లైబ్రరీ త్రవ్వకందులో - గుంటూరు 1

పట్టణాల అభివృద్ధికి ఏ మాత్రం చాలని ప్రభుత్వ కేటాయింపులు

మునిసిపాలిటీల పద్దుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ కనపర్తి నాగయ్య విమర్శ

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ ప్రారంభం:

కాంగ్రెసు సభ్యుని ఆక్షేపణ త్రోసివేత

న్యూఢిల్లీ మార్చి 15

ప్రధాని శాస్త్రి మంత్రి వర్గంపై ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ యస్ యన్ ద్వివేది ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంమీద నేడు లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది

శ్రీ కామత్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా స్పీకర్ యీ తీర్మానంపై నేడూ రేపు గూడా చర్చ జరుగుతుందని చెప్పారు

న్యాయస్థానం ముందు వరిశీలనలో వున్న కొన్ని అంశాలకు యీ తీర్మానంపై జరిగే చర్చకు సంబంధం వుంది అందుకని యీ తీర్మానాన్ని చర్చకు పెట్టరాదంటూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యస్ యస్ మోరె అభ్యంతరం చెప్పారు. స్పీకర్ ఆయన అభ్యంతరాన్ని త్రోసివేశారు.

న్యాయస్థానం ముందున్న సమస్యలను సభలో చర్చించరాదనటం సరైనదే అయితే అయ్యవుడు పలుమార్లున్నది సాధారణమైన విషయంకాదు

తీర్మానం మంత్రివరంపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నది అందుకు కారణాలేమో ఆ తీర్మానంలో చెప్పబడలేదు. అందుకని ఆ తీర్మా

(మిగతా 5 వ పేజీలో)

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ మార్చి 15

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 27 వ తేదీ మధ్యాహ్నం నాలుగు గంటలకు హైద్రాబాద్‌లో ప్రారంభమౌతుందని ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటన చేశారు

సమావేశం 28 29 తేదీలలో కూడా ఉంటుందని సభ్యులందరూ సకాలంలో రావాలని శ్రీ రాజశేఖరరెడ్డిగారు ప్రకటించారు.

బల్గేరియా దిగుమతులపై కస్టమ్స్ పన్ను రద్దు

న్యూఢిల్లీ మార్చి 15

బల్గేరియా దేశానుండి దిగుమతి చేసుకొనే ముడి వరుకులు, వస్తువులు. వగం తయారైన వస్తువుల మీద కస్టమ్సు సుంకాన్ని రద్దు చేయాలని బల్గేరియా మంత్రి వర్గం మొన్న నిర్ణయించింది

ఈ విషయాన్ని ఢిల్లీలోని బల్గేరియా రాయబార కార్యాలయం ప్రకటించింది.

బ రా న వా జీ న్యా మహాసభ విశాఖపట్నం దృష్ట్యా బల్గేరియా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

ఈనెలాఖరులో నాగా తిరుగుబాటునాయకుల్తో సంభాషణలు

షిలూ ఆవో ప్రకటన

కలకత్తా మార్చి 14

భారత ప్రభుత్వం నాగా తిరుగుబాటుదార్ల నాయకుల మధ్య తిరిగి సంధానములు ఈ నెల ఆఖరున జరుగవచ్చునని నాగారాష్ట్ర ప్రధాన మంత్రి షీలూ ఈ రోజు అన్నారు.

ఆయన ఢిల్లీనుండి యీ రోజు కలకత్తా వచ్చారు

రు 3 లక్షల తపాలా శాఖ ఆస్తినష్టం

న్యూఢిల్లీ మార్చి 15

మద్రాసు రాష్ట్రంలో ఇటీవల జరిగిన హింసా వ్యతిరేక ఆందోళన సందర్భంలో రు 3 31 430 ల తపాలాశాఖ ఆస్తి నష్టం అయిందని కమ్యూనికేషన్లశాఖ డిప్యూటీమంత్రి నేడు లోక్‌సభలో శ్రీమతి రేణూదత్రవర్తి (కమ్యూనిస్టు) ప్రశ్నకు జవాబిచ్చారు.

ఇలా సాగితే నగర పారిశుధ్యం ఎలా సాధ్యమని సూటి ప్రశ్న

(విశాలాంధ్ర విశేషకరి)

హైద్రాబాద్ మార్చి 15

పట్టణాలు పరిశుభ్రంగా వుండటమేగాక అందంగాకూడా వుండాలని ఒకప్రక్క లక్ష్యాలను గురించి మంత్రులు చెబుతూ రాష్ట్రంలోని 69 మున్సిపాలిటీలకు హైద్రాబాదు కార్పొరేషన్ అభివృద్ధికి కలిపి రూ1 కోటి 90 లక్షలు మాత్రమే కేటాయించటం అనుచితమని ఇది కళ్ళ నీళ్ళ తుడుపుగా మాత్రమే వుందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కనపర్తి నాగయ్య నేడు శాసనసభలో మున్సిపాలిటీ పద్దుపై చర్చను ప్రారంభిస్తూ అన్నారు

రాష్ట్రంలో వున్న అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి 1 కోటి 10 లక్షలు ఏమాత్రం చాలదని ఈ మొత్తంలోనే హైద్రాబాద్ కార్పొరేషన్ ఖర్చు కూడా కలిపివుందన్న సంగతి మర్చిపోరాదని శ్రీ నాగయ్య అన్నారు

రోడ్లకు డ్రయినేజికి మురికిపీటల నిర్మాణానికు వగైరా కార్యక్రమాలన్నిటికి 69 మునిసిపాలిటీలకు ఈ చిన్న మొత్తం ఎలా సరిపోతుందో అనూహ్యంగా వుందన్నారు ఈపాటి మొత్తంలో ఏపాటి అభివృద్ధి సాధించగలరో మంత్రిగారికే తెలియాలి అన్నారు

పట్టణాలు అభివృద్ధి కావటమే గాకుండా అందంగా కూడా వుండాలనే మంత్రిగారి కోర్కెకు సవరం కావాలంటే ఈ మొత్తం ఏ మాత్రం చాలదన్నారు

లక్ష్యాలనుగురించి గంభీరంగాచెప్పి అర్థులు వచ్చేసరికి ఇలా అల్ప మొత్తాలు కేటాయించటం చూస్తే ఈ గ్రాంటులు శేషఇం కళ్ళనీళ్ళు తుడవడానికేనని ఆమకో వార్సి వస్తుందన్నారు

అయినింకా యిలా అన్నారు: ఒక్క గుంటూరు రైన్‌వేజీ స్కీముకి కోటి రూపాయలు అవసరం ముదుగునీటి పారుదల మంచినీటి సౌకర్యాల విషయమే ప్రభుత్వానికి పట్టినట్లయితే రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీకి ఈ రెండు సౌకర్యాలను సమకూర్చగలిన తాహతులేదని ప్రభుత్వానికి తెలుస్తుంది

అందువల్ల ప్రజారోగ్య రక్షణ దృష్ట్యా ఈ రెండు సదకాల నవసరమయిన అర్థులో మూడింట రెండువంతులు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా యివ్వాలి మిగతా మొత్తాన్ని అప్పుగా ఇవ్వాలి

రైన్‌వేజీ స్కీమును గురించి ఏ మున్సిపాలిటీకి మాట్లాడగల వీలులేదు ఒకవేళ వున్నా పట్టణంలో అన్ని ప్రాంతాలకు అవిలేదు

మున్సిపాలిటీలో ప్రజారోగ్యం పరిస్థితి హీనంగా వుంది. అందుకు గుంటూరు మున్సిపాలిటీ తరుగులేని ఉదాహరణ. పరుగుదొడ్ల వసతి పట్టణాలలో 40 శాతం ఇండ్లకే వుంది వరితంగా మిగతా జనాభా పట్టణంలోని పార్కుల్ని బహిరంగస్థలాలను రోడ్లను మలమూత్ర విసర్జనకు వాడుతున్నారు గుంటూరు వంటి పట్టణాలకు రోజూ వచ్చిపోయే జనాభా లాలవుంది.

అయినా పబ్లిక్ పాయిఖానాలులేవు పరితంగా మునిసిపల్ కార్యాలయం ఎదుటి పార్కు బహిరంగ మలమూత్ర విసర్జనస్థానం అయింది.

బ్రాడీపేట మొదటిరైను అరండల్‌పేట మొదటిరైనులాంటి ప్రధాన రహదార్లుకూడా మలమూత్ర విసర్జన స్థావరాలుగా మారాయి

ఇందుకు కౌన్సిలర్లనుగానీ, ప్రజలనుగానీ నిందించి ప్రయోజనంలేదు పబ్లిక్ పాయిఖానాలవంటి కనీస సౌకర్యాలను సమకూర్చలేని ఆర్థాన్న స్థితిలో మున్సిపాలిటీలు వున్నాయి పరితంగా పట్టణాలు దుర్గంధపూరితమవుతున్నాయి.

ఈ పరిస్థితి మారాలంటే పారిశుధ్య నిబ్బందిని పెంచాలి పట్టణాలు పెరుగుతున్నాయి జనాభా వృద్ధవుతున్నది కాని మున్సిపల్ కార్మికుల సంఖ్య పెరగకపోవటం విచిత్రంగా వుంది దారినంత నిబ్బందిలేక మురుగు కాల్వలను బాగు చేయటం సదక మురుగునీరు చెత్త చెదారం ఎక్కడికక్కడే

(మిగతా 6వ పేజీలో)

వాషింగ్టన్‌లో 10 వేలమంది నీగ్రోల ప్రదర్శన

పూర్తి పౌరహక్కులను డిమాండు చేస్తూ

వాషింగ్ మార్చి 16

అలబామా వ్యవహారాలలో ఫెడరల్ కేంద్రప్రభుత్వమేజోక్యం చేసుకోవాలని నీగ్రోలకు పౌరహక్కులు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ వాషింగ్‌టన్‌లో అధ్యక్ష భవనం ఎదుట 10 వేల మంది నీగ్రోలు వారిని బలపరిచే శ్వేత జాతీయులు బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు ఈ ప్రదర్శన సందర్భంలో ఎటువంటి దుర్ఘటన జరగలేదు

అలబామా వ్యవహారాలలో ఫెడరల్ ప్రభుత్వమే జోక్యం చేసుకోవాలని నీగ్రోలకు పౌరహక్కులు ఇవ్వాలనీ డిమాండ్‌చేస్తూ నిన్న వాషింగ్‌టన్‌లో అధ్యక్షభవనం ఎదుట 10 వేలమంది బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు ఈ ప్రదర్శన సందర్భంలో ఎటువంటి దుర్ఘటనలు జరగలేదు.

"అలబామాలో సాగుతున్న హత్యాకాండను అరికట్టాలి" ఇంకా ఎంతమంది మరణించాలి?" కళ్ళుమూసుకోక ఇప్పటికయినా వంటి" అనే నినాదాలు గల ప్లే కార్డులను ప్రదర్శకులుచేత పట్టుకున్నారు.

ఈ ప్రదర్శన సందర్భంలో రోడ్డుప్రక్కన చెట్టుపైనున్న ఒక అమెరికన్ బాలిని పోలీసులు క్రిందికి దించారు.

అతను నాజీసైనిక దుస్తుల్ని ధరించటంతో పాటు, స్వస్తిక్ చేతిమీద స్వస్తిక్ గుర్తును పెట్టుకొన్నారు.

వారందరినీ అరెస్టు చేస్తామని అలబామా అధికారులు నేడు బెదిరించారు

నీగ్రో పౌరహక్కుల ఉద్యమ నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్‌తో అత్యంత సన్నిహితుడు పౌరహక్కుల ఉద్యమ నాయకుడు రాల్ఫ్ అబెర్నాతీ ప్రకటించాడు

సెల్మానగరంలో ప్రదర్శనకు నిర్ణయం

అలబామా మార్చి 15

నగర అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా నీగ్రో పౌరహక్కుల ప్రదర్శనలో శేవు పాల్గొనే

ముఖ్యుడు అయిన జేమ్సు బెవెల్ నేడొక దర్శి సమావేశంలో ప్రసంగిస్తూ "రేపు మనం సెల్మాను దిగ్బంధనం చేయబోతున్నాం మొత్తం పట్టణ ప్రజల్ని అరెస్టు చేస్తారేమో చూడబోతున్నాం" అని అన్నారు.

నిన్నటి పెద్దలు స్త్రీలు పురుషులు అంతా ఈ ప్రదర్శనను జయప్రదం చేయాలి. వేలాది మంది ప్రదర్శకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి అని ఆయన కోరారు.

నీగ్రోలను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని డిమాండ్ చేసే ప్రదర్శనలను నిషేధించుతూ అలబామా గవర్నర్ జార్జివాలెస్ ఉత్తర్వు జారీ చేశాడు ఈ విషయాన్ని సరిలించుకున్న ఫెడరల్ కోర్టు తనను జోక్యం చేసుకోవలదనికోరితే, శాంతియుతంగా ప్రదర్శనలు జరుపుకోవచ్చునని వాలెవ్ ప్రకటించాడు

బొగ్గు ఫిల్లర్లకు హెచ్చు వేతనం

హైద్రాబాద్ ట్రిబ్యునల్ తీర్పు

కొత్తగూడెం మార్చి 16

సింగరేణి గనుల్లోని 5 వ నెంబర్ గనిలో పని చేస్తున్న కీపర్లేట్ లోడర్లకు కట్టర్లుగా ప్రమోషన్ లభించిన సందర్భంలో వారికి రోజుకు రు 1 94 ల చొప్పున మూల వేతనం యివ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రవేశపెట్టిన కోర్కెను హైద్రాబాద్ పారిశ్రామిక ట్రిబ్యునల్ ఆమోదించుతూ తీర్పు యిచ్చింది

లోడర్లు 5వ కాటిగరీలో వున్నారనీ అందుకు వారికి రోజుకు రు 1 31 వేతనం మాత్రమే వుండాలని కంపెనీ వాదించింది కోర్టు మేనేజ్‌మెంటు వాదనను తిరస్కరించింది

అయితే కోర్టు తీర్పును నిరుపయోగం చేసేటందుకు కంపెనీ ఒక కొత్త ఎత్తుగడను ఆలోచించుతూ వుంది. ట్రిబ్యునల్‌కు నివేదించబడిన షెడ్యూల్‌లో చేర్చబడిన పిల్లర్లకు మాత్రమే ఈ తీర్పును సరిమితంచేయాలని మేనేజ్‌మెంటు యోచిస్తున్నది. (పి పి)

కొత్తగూడెంలో ఒక గని మూత

500 మందికి నిరుద్యోగం

కొత్తగూడెం మార్చి 16

సింగరేణి కంపెనీ నిర్వాహకులు 8 వ. బ్లాంక్ లయిన్‌ను మూసివేసి 500 కార్మికులకు పనులేవని ప్రకటి చారు

ఈ గనిలో స్టోయింగ్ పనికి ఇసుక లభించడంలేదని ఇందుకు కారణం చూపుతున్నారు. రెండు సంవత్సరాల క్రితమే ఇక్కడ రు 50 లక్షలు ఖర్చుచేసి రోడ్డే నిర్మించారు అదీగాక ఈ 8 వ ఇంక్లైయిన్‌వద్ద ఒక స్క్రీనింగ్ ప్లాంట్ నిర్మిస్తున్నారు ఇందుకు కొన్ని లక్షల డబ్బు యిప్పటికే ఖర్చు చేశారు.

ఇప్పుడీ గని మూసి వేయడం వల్ల యీ రెండు పనులకు ఖర్చు పెట్టిన డబ్బు దండుగ అవుతుంది.

8 వ యింక్లయిన్‌ను మూసివేయనవసరం లేకుండానే వేరే యేర్పాట్లకు అవకాశంవున్నా మేనేజ్‌మెంటు ఆ విషయం పట్టి చుకోలేదు. ఈ గనుల నిర్వహణలోపమన్నయ రాహిత్యం కన్పిస్తున్నది. (పి పి)

వృత్తి కళాశాలలకు ప్రవేశపరీక్షల ప్రతిపాదన వాయిదా

(విశాలాంధ్ర విశేషకరి)

హైద్రాబాద్ మార్చి 15

వృత్తి కళాశాలలో ప్రవేశానికి ప్రత్యేకంగా పరీక్ష జరపాలని ప్రభుత్వం కోరినా విశ్వవిద్యాలయాధికారులు అంగీకరించనందున ఈ సంవత్సరానికి వృత్తికళాశాలలో ప్రవేశ పరీక్షలను జరిపే ప్రతిపాదనను వదలుకున్నామని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

ఈ విషయమై యూనివర్శిటీ అధికారులు ఒప్పించడానికి రెండు మూడు దఫాలు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని అన్నారు

పేపర్లను దిద్దటం వగైరా విషయాలలో జరుగుతున్న పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టాలు చేస్తామని విశ్వవిద్యాలయాలు హామీ యిచ్చాయని అన్నారు.

శ్రీ ఎ సర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో మూడవవంతు సీట్లు 7 వ పారం ప్యాసయిన విద్యార్థులకు ప్రత్యేకింద బదినాయని అన్నారు ఆంధ్ర ప్రాంతంలోని వైద్య కళాశాలలో మొత్తం 182 సీట్లు 7 వ పారం ప్యాసయిన విద్యార్థులకు కేటాయించడం జరిగిందన్నారు

వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతంలో 75 సీట్లు 7, వ పారం, విద్యార్థులకు కేటాయించాడమన్నారు

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో 43 సీట్లు అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో 52 సీట్లు 7 వ - పారం విద్యార్థులకు కేటాయించాడమని తెలిపారు

ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలోని 225 సీట్లకు 175 సీట్లు కేటాయించాడమన్నారు. వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో 7 వ పారం విద్యార్థులకు సీట్లు కేటాయించకపోయినా 14 గురిని, కాకినాడలో వైద్య కళాశాలలో ఇదే విధంగా 28 గురిని చేర్చుకోవడం జరిగిందని చెప్పారు.

ఒకే చట్టంక్రింద రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు

ప్రభుత్వం జరిపిస్తుందని మునిసిపాలిటీల పద్దుప్రవేశపెడుతూ శాసనసభలో మంత్రి ఆలపాటి వెంకట్రామయ్య వెల్లడి

హైద్రాబాద్ మార్చి 15

త్వరలో అమలులోకి రానున్న ప్రదేశ్ మునిసిపాలిటీ చట్టంక్రింద ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలకు తెలంగాణాలోని నగర మునిసిపాలిటీలకు ప్రభుత్వం సాధారణ ఎన్నికలు జరుపుతుందని మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తన పద్దుకు సంబంధించిన బడ్జెటు ప్రతిపాదనలను నేడు శాసనసభకు సమర్పిస్తూ తెలియజేశారు

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు: మన రాష్ట్రంలో మునిసిపల్ పరిపాలన పరిత్ర ఒక శతాబ్దానికి పూర్వం 1860 లోనే ప్రారంభమయింది. మన దేశం శీఘ్రగతిలో పారిశ్రామిక వంతం అవుతూ వుండడం చేత నగరాలు పట్టణాలు సత్వరంగా అభివృద్ధి చెందుతున్నాయి అందుచేత కేవలం పౌర సౌకర్యాలను సమకూర్చడంలోనే కాక మన నగరాలను పట్టణాలను మరింత శుభ్రంగానూ సుందరంగాను ఉండడంలో కూడ మునిసిపాలిటీలు ప్రధాన పాత్ర వహించవలసి ఉన్నది మునిసిపలు పరిపాలనకోసం రైతెక్షరు కార్యాయం ఒకటి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంవల్ల మన జాతీయ జీవనంలో మునిసిపాలిటీలు నానాటికి అధికంగా ప్రముఖపాత్రను వహించడానికి ఎంతో దోహదు చేకూరుతున్నది.

మునిసిపాలిటీలు-ఏకీకరణ

1964-65 లో కూడ ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలకు 1920 ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) జిల్లా మునిసిపాలిటీల చట్టం క్రింద తెలంగాణా ప్రాంతంలోని మునిసిపాలిటీలకు 1956 ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) జిల్లా మునిసిపాలిటీల చట్టం క్రింద చేయబడుతున్నాయి. గ్రామ పంచాయతీల చట్టం చేసిన మీదట తెలంగాణ ప్రాంతంలో 1955 పట్టణ మునిసిపాలిటీలను 16-1-1964 లగాయితు గ్రామ పంచాయతీల స్థాయికి తగ్గించడం జరిగింది. రాష్ట్రమంతటా ఒకే చట్టాన్ని అమలుపరచడం కోసం 1964 ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీల బిల్లు స్థాన చేశాము 1964 జూలైలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది ఈ బిల్లుకు 1965 ఫిబ్రవరిలో రాష్ట్రపతి ఆమోదం లభించిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను త్వరలోనే ఈ చట్టం అమలులోకి రాగలదు

ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలకు తెలంగాణా ప్రాంతంలోని నగర మునిసిపాలిటీలకు క్రొత్త ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీచట్టం నిబంధనల క్రింద సాధారణ ఎన్నికలను జరపాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈచట్టం ప్రకారం మునిసిపాలిటీల పరిపాలనా వ్యవస్థ అధికారాలు మున్నగునవాటి విషయంలోచెప్పుకోదగిన మార్పులు జరుగుతాయి ఈ ఉద్దేశంతోనే మునిసిపాలిటీలకు జరగవలసినప్పుడు సాధారణ ఎన్నికలను వాయిదా వేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది ఈ నిర్ణయాన్ని పురస్కరించుకొని, ఆంధ్ర ప్రాంతంలో ఎన్నికలు జరుగవలసివున్న మున్సిపలుకొన్నళ్ళ గడువు మూడు మాసాలపాటు పొడిగించడ జరిగింది అటు తరువాత ఎన్నికలు వాయిదా పడ్డాయి మునిసిపలు కొన్నిళ్ళ గడువును మూడుమాసాలకు మించి పొడిగించడానికి 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) జిల్లా మునిసిపాలిటీ చట్టంలో నిబంధనయేదీ లేనందువల్ల ఈ మునిసిపలు కొన్నిళ్ళకు

(మిగతా 6 వ పేజీ)

ఆసియా దేశాల్లో స్వరణ్‌సింగ్ పర్యటన

న్యూఢిల్లీ మార్చి 15

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ మలేషియా ఇండోనేషియా లావోస్ కాంబోడియా థాయ్‌లాండ్ ఫిలిప్పీన్స్ దేశాలలో పర్యటించి తిరుగుతారని విదేశాంగశాఖ డిప్యూటిమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

అయితే అయన యీ దేశాలకు ఎప్పుడు వెళ్ళేదీ నిర్ణయం కాలేదని ఆయన చెప్పారు

క్రికెట్

బొంబాయి మార్చి 15

భారత న్యూజిలాండ్ జట్టులమధ్య క్రికెట్ పోటీలో రెండవ ఇన్నింగ్స్‌లో నేడు ఆట ముగియడానికి ఇంకా యారవై ని మిషాలు ఉండగా భారత జట్టు అయిదు వికెట్లు నష్టానికి 463 పరుగులుతీసి, డిక్లేర్ చేసింది. నిన్నటి నుండి ఆడుతూన్న సర్దేశాయ్ హనుమంత్ సింగ్‌ల జటులో సర్దేశాయ్ 200 పరుగులు తీసి ఔట్ కాలేదు హనుమంత్ సింగ్ 75 పరుగులుతీసి ఔట్ కాలేదు.

మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జటు 297 పరుగులుతీసి అంతాఔటుఅయ్యారు భారతజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులు తీసి అంతా ఔట్ అయ్యారు భారతజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులుతీసి అంతా ఔట్ కావడంతో రెండవ ఇన్నింగ్స్ "ఫాలో ఆన్" అడవలసివచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే

లిడన్‌కు వలస వెళ్ళిన విదేశీయులకు ఇళ్ళు లభించక చాలా బాధపడుతున్నారని అధికార నివేదిక వెల్లడిస్తున్నది.

అభివృద్ధి నిరోధక శక్తులను పెంచిన పోటీపార్టీ ఎత్తుగడలు

కేరళలోని అనిశ్చిత పరిస్థితిపై రాష్ట్ర కమ్యూనిస్టుసమితి విశదీకరణ

శాసనసభకు ఎన్నికైన వారిని డిటెన్యూలుగా నిర్బంధిస్తున్న ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శ

త్రిచూర్ మార్చి 14

కేరళ ఎన్నికలలో పోటీ కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన విచ్ఛిన్నకర వ్యూహం ప్రగతిశీల శక్తులను దెబ్బతీసి అభివృద్ధి నిరోధక శక్తులు గణనీయంగా పుంజుకొనేటట్టు చేయడానికి మాత్రమే ఉపకరించినదని కేరళ కమ్యూనిస్టుసమితి తన ఎన్నికల సమీక్షలో పేర్కొన్నది

కేరళలో ఇటీవలి ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ ఘోర పరాజయాన్ని పొందినదని కేరళ కమ్యూనిస్టు సమితి తన సమీక్షలో అంగీకరించింది.

కేరళ కమ్యూనిస్టు సమితి సమావేశం రెండు రోజులపాటు యిక్కడ జరిగింది. ఆ సమావేశం నిన్నటితో ముగిసింది.

ఎన్నికల సమీక్ష

ఎన్నికల పరిణామాలను సమీక్షిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఇలా వివరించింది:

పోటీ కమ్యూనిస్టు పార్టీ అవలంబించిన విచ్ఛిన్నకర వ్యూహం ప్రగతిశీల శక్తులను దెబ్బతీసి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు గణనీయంగా పుంజుకొనేటట్టు చేయడానికి మాత్రమే తోడ్పడింది. ఈ వాదు రాష్ట్రంలో నిర్వహించిన అనిశ్చిత పరిస్థితికి పోటీ కమ్యూనిస్టు పార్టీయే బాధ్యత వహించ వలసి వుంటుంది

1957 ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీకి 43 7 శాతం ఓట్లు 1960 ఎన్నికలలో 45 శాతం ఓట్లు లభించగా ఈఎన్నికలలో రెండు కమ్యూనిస్టుపార్టీలకూ అని బలపర్చిన అందరి పెండెంట్లకూ కలిసి 33 శాతం ఓట్లుమాత్రమే లభించినవి

కేరళలో ప్రగతిశీల శక్తులు కొంతవరకు దెబ్బతిన్నవని ఆ మేరకు అభివృద్ధినిరోధక శక్తులు పుంజుకొన్నవని దీనివిబట్టి గ్రహించవచ్చును

కేరళ శాసనసభకు ఎన్నికైన పోటీపార్టీ డిటెన్యూలందరినీ విడుదలచేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా పోటీ కమ్యూనిస్టు పార్టీని గవర్నరు కోరినప్పటికీ ఆ పార్టీకి

(మిగతా 5 వ పేజీలో)

ఎకరానికి 50 మణుగుల ధాన్యం

పాట్నా మార్చి 14

నగటున ఎకరానికి 50 మణుగుల ధాన్యాన్ని దప్పోకరి బ్లాక్‌కు చెందిన ఒక రైతు నందిందాడు జపాను పద్ధతుల ద్వారా యీ ధాన్యాన్ని నందించినట్లు అధికార వర్గాల ద్వారా తెలియవస్తున్నది.

అమెరికా వ్యతిరేక ప్రదర్శన మిలాన్‌లో

మిలాన్ మార్చి 14

వియత్నాంలో అమెరికావిధానాలనువిరసిస్తూ ఇక్కడి అమెరికా దౌత్యకార్యాలయం ముందు 500 మంది యువకులు నిన్నరాత్రి ఒక ప్రదర్శన జరిపారు పోలీసులు జోక్యం కల్పించుకొని వారిని చెదరగొట్టారు

కర్ట్‌జార్జికీసింగర్ ఢిల్లీరాక

న్యూఢిల్లీ మార్చి 14

భారత దేశంలో 10 రోజులపాటు అధికార పర్యటన గావించడానికి బాడెన్‌రిటన్ ఇర్లు (పశ్చిమ జర్మనీ) ప్రధాని మంత్రి కర్ట్‌జార్జి కీసింగర్ యిక్కడకు వచ్చారు. ఆయన యీ రోజు ఉదయం యిక్కడకు చేరుకొన్నారు.

అమెరికా దౌత్యకార్యాలయం ఎదుట పేలుడు

న్యూఢిల్లీ మార్చి 15

ఇరుగు దేశాలనుండి దిగుమతి చేసుకొనే ముడి వరుకులు, వస్తువులు. వగం తయారైన వస్తువుల మీద కస్టమ్సు సుంకాన్ని రద్దు చేయాలని బల్గేరియా మంత్రి వర్గం మొన్న నిర్ణయించింది

ఈ విషయాన్ని ఢిల్లీలోని బల్గేరియా రాయబార కార్యాలయం ప్రకటించింది.

బ రా న వా జీ న్యా మహాసభ విశాఖపట్నం దృష్ట్యా బల్గేరియా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

వెలువడ్డాయి!

భారత కమ్యూనిస్టుపార్టీ ఏడవ మహాసభ నిర్ణయాలు

* సిద్ధాంత వివాదాలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత — వెల 25 న పై
* భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం — వెల : 50 న పై
* రాజకీయ తీర్మానం — వెల : 25 న పై

(నిర్మాణ నివేదిక అచ్చులో ఉంది వెల: 50 న పై నిండ నావళి వచ్చేనెలలో వెలువడుతుంది.)

ప్రదేశ్ కార్యనిర్వాహక సమితి తీర్మానానుసారం ఏప్రిల్ మొదటివారంలో రాష్ట్రమంతటా కొనసాగవలసిన ఎడ్యుకేషన్ కార్యక్రమం కొరకు పై పత్రాలు ఉద్దేశింపబడ్డాయి

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ - 2

విశాలాంధ్ర బుక్‌డిపో, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

విశాలాంధ్ర

వైద్య సౌకర్యాలు

ప్రదేశ్ శాసనసభ వైద్యవద్దుపై చర్చ జరుపుతున్న సమయంలోనే కృష్ణాజిల్లాలో పెక్కుప్రాంతాలలో కలరా వ్యాధి ఉధృతమై నూరు మందికి పైగా మరణించిన దారుణం గ్రామీణ ప్రజారోగ్యం ఎంత దీనస్థితిలోనున్నదో ప్రజలందరికీ స్పష్టంగా తెలియజేసే ఉదంతం

గ్రామాలలో వైద్యుల కొరత హెచ్చుగా ఉన్నదని వైద్యశాఖా మంత్రి అంగీకరించారు రాష్ట్రంలోని 1468 బ్లాకులలోనూ ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పరచాలనేది ప్రభుత్వ లక్ష్యమని కాగా ప్రస్తుతం 149 కేంద్రాలు మాత్రమే ఉన్నాయని, అందులోనూ 21 ప్రాథమిక కేంద్రాలలో వైద్యులు లేరని మంత్రి అంగీకరించారు

బ్లాకుకు ఒక్క ఆరోగ్య కేంద్రం కూడా లేని దుస్థితి రాష్ట్రంలో ఉన్నపుడు ఇక గ్రామాల సంగతి అడగనే అక్కరలేదు

ఆంధ్రప్రదేశ్‌లో తలకొక్కింటికి నాలుగుపైసలు మాత్రమే వైద్య సదుపాయాలకు ఖర్చుచేయబడుతున్నది ఇంచుమించు కూడా హెచ్చు భాగం పట్టణ ప్రాంతాలకే పరిమితమై ఉన్నది

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఒకటి బందరులో ఒకటి హెడ్ క్వార్టర్ ఆస్పత్రుల నిర్మించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నది విజయవాడలోగుణదల వద్ద ఆస్పత్రి నిర్మాణానికి ఈఏటికి 50 వేలు మంజూరుచేయబడ్డది ప్రస్తుతం విజయవాడలో ఉన్న ఆస్పత్రిని ప్రభుత్వ భీమా పథకంవారు నిర్వహించే ఆస్పత్రిగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి

హౌస్‌సర్జన నెలసరి వేతనం 120 మంది 150 కి పెంచుతామని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆమోదించిన వెంటనే ఆయుర్వేద కళాశాలల్లో డి యం యస్ కోర్సు ప్రారంభించుతామని మంత్రి తెలియజేశారు ప్రభుత్వ వైద్యుల ప్రయివేటు ప్రాక్టీసుచేయరాదని నిషేధించటంతో పాటు ప్రభుత్వ వైద్యుల జీతాలను తగినట్లు పెంచి వృత్తి నిర్వహణలో వారు పూర్తి శ్రద్ధ వహించే విధంగా ప్రభుత్వం జాగ్రత్త వహించవలసి ఉంది

గ్రామీణ ప్రజారోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ అవసరం,

కలరా మశూచి అంటువ్యాధుల నిర్మూలనకు అవసరమైన పూర్తి శాస్త్రవిజ్ఞానం ఉండికూడా, ఈ వ్యాధులకు ఈ నాటికి ప్రజలు బలి కావడం అత్యంత విచారకరం

గ్రామసీమలలో సేవచేయాలనే సేవాదృష్టి వైద్యులకు కలిగించి అందుకు సిద్ధపడిన వారికి, అదనపు సౌకర్యాలు కలిగించడంద్వారా ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము

ప్రభుత్వరంగం పరిశ్రమల్లో లాభాల పెరుగుదల

ఉక్కు కంపెనీల నష్టం క్రమంగా తగ్గుతున్నట్లు లోక్‌సభకు సమర్పించబడిన నివేదికలో వెల్లడి

1963 64 సంవత్సరంలో ప్రభుత్వరంగంలోని 61 పరిశ్రమల వాణిజ్య సంస్థల లాభాలు గణనీయంగా పెరిగాయి ఈ పరిశ్రమలకు సంబంధించిన వార్షిక నివేదికను ఆర్థిక మంత్రి గతవారం లోక్ సభకు సమర్పించారు

వని ప్రారంభించబడి ఉత్పత్తి కొనసాగుతున్న సంస్థలు 33 లో 29 సంస్థల నికర లాభ యీ సంవత్సరం 18 కోట్ల రూపాయలకు పెరిగింది అంతకుక్రితం సంవత్సరం వాటి లాభం రు 14.5 కోట్లు హిందుస్థాన్ మెషీన్‌టూల్స్ జీవితబీమా కార్పొరేషన్ భారత విమానయాన సంస్థల లాభాలు గూడా పెరిగాయి

తృతీయ ప్రణాళికలో వేసిన అంచనాల మేరకు పై 33 సంస్థలు హిందుస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థతో సహా దేశీయ పెట్టుబడి వనరులను 61 కోట్ల రూపాయలకు పెంచనవి క్రితం సంవత్సర యీ సంస్థలు యిందుకు సమకూర్చిన మొత్తం రు 36 కోట్లు మాత్రం

ఉక్కు పరిశ్రమలో నష్టం తగ్గుదల

ప్రభుత్వ రంగంలోని దుర్గాపూర్ బిలాయ్ రూర్కెలా ఉక్కుకర్మాగారాలూ దుర్గాపూర్‌లోని మిశ్రమలోహాల ఫ్యాక్టరీలూ 1963-64 లో వచ్చిన నష్ట క్రితం సంవత్సరం కంటే యిని రు. 19 కోట్లు తగింపు

1963-64 సంవత్సరాంతానికి పై నాలుగు ఫ్యాక్టరీలలోనూ (ప్రవేటు హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ అనే కంపెనీ నిర్వహిస్తున్నది) వివిధ పరిశ్రమల్లో ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి రు 1780 కోట్లు)లో 61 శాతం వుంది.

మొత్త 61 ప్రభుత్వ పరిశ్రమల్లో 3 లక్షల 90 వేల మందికి పని లభిస్తున్నది, ఈసంస్థలో నుమారు రు 104 కోట్లు మొత్తాన్ని పనివారి చేతనాలక్రింద చెల్లి దాయి

ప్రభుత్వ ఉక్కు ఫ్యాక్టరీలు 1963 64 సంవత్సరంలో తమ ఉత్పత్తిశక్తిని 98 శాతం సాధించి 92 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేశాయి

ఉత్పత్తి ప్రారంభించి పనిచేస్తున్న మరో 33 పరిశ్రమలలో సైతం క్రితం సంవత్సరకంటే 3 కోట 60 లక్షల రూపాయల లాభం పెరిగింది అంటే రు 18 కోట్లు నికర లాభం తేలింది ఈ పరిశ్రమల్లో పెట్టిన పెట్టుబడిపై లాభం 7.3 శాతం నుండి 8.1 శాతానికి పెరిగింది ఈ పరిశ్రమలో మొత్తం పెట్టుబడి రు 331 కోట్లు ఈ సంస్థలు సంపాదించిన లాభంలో హెచ్చు భాగం తిరిగి కొత్త పరిశ్రమల్లో పెట్టుబడిగా మార్చబడింది 12 పరిశ్రమలు మాత్రమే 3% మొదలు 12 శాతం దివిడెండ్లను సంపాదించి నష్టం సంవత్సరం 1960 64 నష్టపరాంతానికి వివిధరూపాల్లో వున్న తమ రిజర్వు నిధులను రు 57.5 కోట్ల మేరకు పెంచుచేసుకున్నవి

జీవితబీమా కార్పొరేషన్ పారిశ్రామిక పెన్షను కార్పొరేషన్ మొదలైన నాలుగు ఆర్థిక కార్పొరేషన్లలో సంవత్సరాంతానికి రు 81 కోట్ల పెట్టుబడి వుంది.

కొత్త పరిశ్రమల నిర్మాణానికి రు 397 కోట్ల పెట్టుబడి పెటబడింది వాటిలో భారీ విద్యుచ్ఛక్తి పరికరాల పరిశ్రమను మూసి శుద్ధి కర్మాగారాలూ మొదలినవి వున్నవి. వీటిలో పెట్టుబడి మొత్తం రు 1800 కోట్లు

అమెరికన్ దురాక్రమణ చర్యలకు సోవియట్ బౌద్ధుల నిరసన

మాస్కో మార్చి 14

ఉత్తర వియత్‌నామ్ ప్రదేశానికి చెందిన భూభాగంపై అమెరికన్ విమానదళాలు అమానుషంగా బాంబులు వేయడాన్ని దక్షిణ వియత్‌నాంలో అమెరికా కొనసాగిస్తూన్న "నీచమైన యుద్ధాన్ని" చూసి నేనే తీవ్రమైన నిరసన ప్రకటనను చేయవలసి వచ్చింది సోవియట్ దేశ బౌద్ధులనుండిన మేము ఇదో - చైనాలో యుద్ధజ్వాలలను రెచ్చగొట్టడానికి అమెరికాచేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని సోవియట్ బౌద్ధ సమాజ అధినేత దాంచి దోర్జాంగాచాయేవ్ ఇటీవల ఒక ప్రకటన చేశారు ఆయన ఇ కాఇలా అన్నారు

సాయుధదోక్యము శాంతియుత ప్రజానీకాలపై బాంబులు వేయడం మొదలైన బహిరంగ దురాక్రమణ దర్యలతోపాటు అమెరికన్ సామ్రాజ్యవాదం తన నీచమైన లక్ష్యాలను సాధించడంకోసం ఇతర అనాగరిక పద్ధతులకు కూడా దిగింది ఇందో - చైనాలో అత్యధిక సంఖ్యాకులవలంబించే మతాన్ని అవమానపర్చడం వారి దేవాలయాలను అసమర్థం చేయడం మొదలు పెట్టారన్నారు

ఇదో చైనా ప్రజలను కాపాడటానికి నిశ్చయించుకున్న మా దేశపు ప్రభుత్వాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము దక్షిణ వియత్‌నామ్ దేశ భక్తులకు అండగా వున్న ప్రచండ ఉద్యమాన్ని మేము బలపరుస్తున్నాము అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో జరిగే కవ్వింపు దుర్యదులగాని సైనిక తిరుగుబాట్లుగాని కూలిపోతున్న దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వాన్ని కాపాడజాలవు

ఈ సందర్భంలో మా సోదర బౌద్ధులు కొనసాగించే న్యాయమైన పోరాటలో వారికి సత్వర విజయం లభించగాక అని సోవియట్ బౌద్ధుల శుభాకాంక్షలను అందజేయడానికి నేనెంతో ఆనందిస్తున్నాను భగవంతుడు వారికి తోడ్పడుగాక "

పార్లమెంటులో

ధాన్యం కనీస ధరలకు ప్రభుత్వ హామీ

ఆహార మంత్రి ప్రకటన

న్యూఢిల్లి మార్చి 15

ప్రభుత్వం ప్రకటించిన స్థాయికంటే మార్కెట్‌లో ధాన్యం ధరలు పడిపోతే, అప్పుడు ప్రభుత్వమే స్వయంగా నిర్ణీత ధర పెట్టి వరుకు జరీదుచేస్తుంది అని ఆహార వ్యవసాయశాఖలమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

ఇప్పటి వరకు ధాన్యంధర నిర్ణీత రేటు కంటే తగ్గడం జరగలేదని ఆయన అన్నారు

ప్రభుత్వం మిల్లర్లమంచి ధాన్యం జరీదు చేస్తున్నందువల్ల పుత్తి దారులకు నష్టం జరగడం లేదా అని పత్రులోకరు అడిగారు

ధాన్యం నిలవల నేర్పాటు చేసేటందుకు కోసమే మిల్లరు నుండి కొంటున్నాం ఉత్పత్తిదారులకు నిర్ణీతధర గిట్టుబాటు కాక పోతే అప్పుడు వారినుండే నేరుగా జరీదు చేయడం జరుగుతుంది అని సాంత్రి జవాబుయిచ్చారు

పరిపంట పదిశాతం పెరుగుదల

క్రితం సంవత్సరం కంటె 1964 65 లో పరిపంట పదిశాతం హెచ్చు పుండవచ్చునని ఆశిస్తున్నామని దివ్యాటిమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ చెప్పారు

ప్రభుత్వం 20 లక్షల టన్నుల ధాన్యం నిలవచేయ నుద్దేశించింది రైతాంగంనుండి సరాసరి ధాన్యం జరీదు చేయడానికి తగిన యంత్రాంగం ప్రభుత్వానికి లేదు. అందుకని యిప్పటికి వరకుల మీదనే ఆధార పడుతున్నాం ఒక్కసారిగా ఈ ఎద్దతిని మార్చడం సాధ్యంకాదు అని ఆయన అన్నారు

నియ్యంత్రి ధాన్యానికి మధ్య ప్రభుత్వం నిర్ణయించిన రేట్లలో వ్యత్యాసం మిల్లు యజమానులకు లాభకరంకాదా అని మరొకరు అడిగారు

నియ్య ధరల నిర్ణయంలో మిల్లింగు రవాణా నిలవలు మొదలయిన అన్నుల లన్నింటినీ దృష్టిలో వుంచుకోవడం జరిగింది రైతులుగూడా వారి కిష్టమైతే స్వంతంగానే ధాన్యం సరపట్టించి నియ్యం అమ్ముకోవచ్చు కొన్ని చోట్ల రైతులు ఒక విధ గానే లాభం పొందుతున్నారు అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

రైతులనుండి సరాసరి ధాన్యం జరీదు చేసేటందుకు అవసరమైన యంత్రాగాని ఆహార కార్పొరేషన్ వారంగా ఏరాటుచేయ ప్రయత్నిస్తున్నా తమ ధాన్యాన్ని నియ్యంగా మార్చి అమ్ముకోగోరే రైతులు ప్రభుత్వ సహకారరంగాలలోవున్న మిల్లు గిరాకీల్యాలను వినియోగించుకో వచ్చునని ఆయన చెప్పారు

ఆపడిలో టాంకుల ఉత్పత్తి

మద్రాసువద్ద అవడిలోవున్న ఫ్యాక్టరీలో ఈ సంవత్సరాంతానికలా టాంకుల ఉత్పత్తి ప్రారంభం కాగలదని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ థామస్ నేడులోక్‌సభలో చెప్పారు

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన 80 శాతం యంత్రాలు వచ్చాయి. వాటిని అమర్చడమూ జరిగింది ఈ ఫ్యాక్టరీ సంవత్సరానికి వంద టాంకుల చొప్పున ఉత్పత్తి చేయగలుతుంది లక్ష్యంమేరకు యీ ఫ్యాక్టరీ నిర్మాణం పని కొనసాగుతూవుంది. అని ఆయన చెప్పారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతి హెచ్చింపు

1963-64 సంవత్సరం స్థాయిక పేయీ సంవత్సరం 2 శాతం హెచ్చు న్యూస్‌ప్రింట్ దిగుమతిచేయ నిశ్చయించామని వాణిజ్యశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో చెప్పారు

మారక ద్రవ్యం కొరత కారణంగా యీ దిగుమతిని యింతకుపైగా అభివృద్ధి పరచడం సాధ్యపడదని ఆమె చెప్పారు

అహార వస్తువులు రక్షణ అవసరాల దిగుమతులనూ రాగా తగ్గించడం జరిగింది. అయినా న్యూస్‌ప్రింట్ దిగుమతి మాత్రం పూర్వస్థితిలోనే వుంచి.

మన దేశంలో యిప్పుడు సాలీనా 30 వేల మెట్రిక్ టన్నుల న్యూస్ ప్రింట్ వుత్పత్తి అవుతున్నది. ఇందులో 25 వేల టన్నుల కాగితం పత్రికలకు అందిస్తున్నది ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నది. ఆ కృషి సవలమైతే తప్ప మనదేశం న్యూస్‌ప్రింట్ కొరతను దీటైనవరకూలు అని ఆమె చెప్పారు

పత్రికా పరిశ్రమకు ప్రభుత్వం అవసరమైన దానికంటే హెచ్చు ప్రాధాన్యతనే యిస్తూవుంది సర్వజనశ్రేయస్కరాలు కల్పిస్తూ వుంది అని సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ మహావీరామన్ మరికొన్ని ఉపన్యాసాలకు జవాబిచ్చారు

న్యూస్‌ప్రింట్ కొరత గురించి దర్యాప్తు జరిపేటందుకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని శ్రీ హెచ్ వి. కామత్ చేసిన సూచనను ఆయన తిరస్కరించారు.

ఇంగ్లీషు పత్రికలకు మాత్రమే హెచ్చు కాగితం కోటాయిస్తున్నా రనడం సరికాదని స్వదేశీ న్యూస్‌ప్రింట్ జరీదు విదేశాల్లో తయారయ్యే కాగితంకంటు నలభైశాతం హెచ్చుగా వుందనే మాట నిజమేనని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలపై 49 లక్షల డెమురేజి

1964 65 ఆర్థిక సంవత్సరంలో తొలి 9 మాసాలలో విదేశాలనుండి దిగుమతి చేసుకున్న ఆహార ధాన్యాలపై 49.98 లక్షల రూపాయల డెమురేజి (సకాలంలో సరుకును ఎత్తనందుకు చెల్లించే అపరాధ) చెలించడ జరిగింది 1963 64 లో రు 44.18 లక్షలు చెల్లించడం జరిగింది అని ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాలసమయంలో తెలియజేశారు

చక్కెర పరిశ్రమ విస్తరణ

40 ప్రయివేటు చక్కెర ఫ్యాక్టరీలను 22 సహకార ఫ్యాక్టరీలనూ విస్తరించడానికి అనుమతించడం జరిగింది అని వ్యవసాయ ఆహారశాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

పశ్చిమ జర్మనీతో అరబ్బు దేశాల తెగతెంపులు: కైరో సమావేశ నిర్ణయం

కైరో మార్చి 14

ఇజ్రాయల్‌తో గనుక దౌత్య సంబంధాలు పెట్టుకుంటే, పశ్చిమ జర్మనీతో తమకున్న దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవడానికి అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల మహాసభ ఏకగ్రీవ నిర్ణయం చేసింది

దాన్ నుండి తమ తమ దేశాల రాయబారులను వెంటనే స్వదేశాలకు పిలిపించాలని నిర్ణయించారు

పశ్చిమ జర్మనీతో దౌత్య సంబంధాలు పెట్టుకొనే విషయంలో తమ ప్రభుత్వాలలో సంప్రదించి మాట యిస్తామని మొరాకో ట్యూనీషియా లిబియా విదేశాంగ మంత్రులన్నారు

అరబ్ దేశాలపట్ల ఇజ్రాయిల్ దురాక్రమణ పూర్తిగా పరిష్కారం అయినంతవరకు అరబ్ సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని విదేశాంగమంత్రులసభ నిర్ణయించింది

ఈ సభకు 13 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు 11 దేశాల తరపున విదేశాంగ మంత్రులు వచ్చారు సిరియా ప్రతినిధివర్గానికి ఉపప్రధాని నాయకత్వం వహించారు

ఉదయం మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో అరబ్-పశ్చిమజర్మనీ సంబంధాలను గురించి చర్చించారు

ఉద్యోగులచే ద్రవ్యాపహరణ

న్యూఢిల్లి మార్చి 15

కేంద్రశాసనాధికారమంత్రి కి చెందిన ఇద్దరు ఉద్యోగులమీద ద్రవ్యాపహరణ నేరం లక్ష్యత దర్యాప్తుతీసుకోవడం జరిగిందని ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో శ్రీ దేవీసింగ్ జరిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ తెలిపారు. ఈ యిద్దరు ఉద్యోగులు పదిహేనువందల రూపాయలను స్వాహా చేశారని స్పెషల్ పోలీసుశాఖ సంబంధి వారి మీద దర్యాప్తుతీసుకోవడ జరిగిందని, మంత్రి తెలిపారు

దలైలామా విదేశ యాత్రలకు అనుమతి

న్యూఢిల్లి మార్చి 15

దలైలామా అనియాలోని కొన్ని దేశాలను సందర్శించ దలచుకుంటే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతర లేదని విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోక్ సభలో శ్రీ హెచ్ వి కామత్ ప్రశ్నకు జవాబిచ్చారు.

దలైలామా తాను జన్మించిన సింహళ కాంబోడియా జపాన్ థాయిలాండ్ మలేషియా సింగపూర్ దేశాలకు వెళ్ళాలను కుంటున్నామని గత మార్చిలో ప్రభుత్వానికి తెలియజేశారు అని ఆమె చెప్పారు

దేశసంపదను హరించే విద్యార్థి ఎద్దతులు మార్చుచేయాలని భక్తదర్శన్ అభిభాషణ

పాటియాలా మార్చి 14

విద్యారంగంలో ప్రణాళికా పద్ధతులను ప్రవేశపెట్టడం అతిగా జరుగుతున్నందుకు కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి భక్తదర్శన్ తన విచారాన్ని వెలిబుచ్చారు

అరవ పంజాబ్ రాష్ట్ర విద్యా మహాసభను ప్రారంభిస్తూఆయన పై రంగాలన్నిటిగత 17 యేడుగా దాని ప్రయత్నాలు చేస్తూ విద్యారంగంలో క్రమమైన పరిస్థితిని ప్రవేశపెట్టలేక పోయామని ఆయన అన్నారు

ఈ పద్ధతులు దేశలోని ధనాన్ని హరించాయన్నప్పటికీ ఏమీ చేయలేకపోవడాన్ని విరూపించాడు యన్నారు. విద్యాసంఘం తన రిపోర్టును వివేచించిన తరువాత అ రిపోర్టును అనుసరణీయంగా చేయడానికి గట్టిధర్యాన తీసికోగల మన్నారు

కళాశాల విద్యార్థి ఆత్మహత్య

తంజావూరు మార్చి 15

తనదుస్తులపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కొన్న మయూరం కళాశాల విద్యార్థి ఒకరను నేటి ఉదయం స్థానిక ఆసుపత్రిలో మరణించాడు

ఈ విద్యార్థి పేరు పారంగాపాణి మయూరంలోని ఎ.వి.సి యం. వి కళాశాలలో చదువుతున్నాడు ఇతని వయస్సు 20 సంవత్సరాలు

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు కొత్త ఫ్యాక్టరీలు నిర్మించేటందుకు వచ్చిన 121 దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది అయా రాష్ట్రాలను సందర్శించి చెరకు సరవరా స్థితిగతులను దర్యాప్తు చేసేటందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది అని ఆయన చెప్పారు.

కేరళ రాష్ట్రానికి మద్రాసు నుండి విద్యుచ్ఛక్తి సరఫరాను హెచ్చించుతున్నారు.

* * *

చిత్తూరువద్ద జరిగిన ప్రమాదంలో యిద్దరు ప్రయాణీకులు మరణించారు

బెంగుళూరు ప్రభుత్వ పరిశ్రమల ఉద్యోగుల ఆందోళన

మేనేజిమెంటు నిరంకుశ వైఖరి

బెంగుళూరు మార్చి 15

బెంగుళూరులో వున్న ప్రభుత్వ పరిశ్రమల్లోని ఉద్యోగులంతా తమ ఉమ్మడి కోర్కెలకై ఐక్యంగా పోరాడవలసిన అవసరాన్ని ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రభుత్వ పరిశ్రమల ట్రేడ్ యూనియన్ నాయకులు ఉద్ఘాటించారు

బహిరంగసభ భారత ఎలెక్ట్రానిక్స్ కాంప్లెక్స్ అవరణలో మార్చి 1 న జరిగింది సభలో హిందూస్థాన్ ఎరోనాటిక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకుడు శ్రీ లూయీస్ భారత్ ఎలెక్ట్రానిక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు శ్రీ యం యస్ కృష్ణన్ భారత మట్టి తత్వకం ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకుడు శ్రీ సోమను దరరావు హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకుడు శ్రీ దొడ్డా మునెప్ప ప్రసంగించారు

ఇటువంటి సభలు ఇంకా పదునుగా ఇతర కంపెనీలలో జరిపి ఈ ఉమ్మడి కోర్కెలను గురించి వివరించడానికి యూనియన్ నాయకులు కార్యక్రమం చేపట్టాలన్నారు

ఈ నాలు ప్రభుత్వ పరిశ్రమల యూనియన్లు 26 కోర్కెలుగల పత్రాలను తమ తమ మేనేజిమెంటులకు ఇటీవలనే సమర్పించారు ఈ ఉమ్మడి కోర్కెలు వేతనాలకు డి పు భత్యం: పని పరిస్థితులు, ట్రేడ్ యూనియన్ హక్కులు మొదలగు అంశాలకు సంబంధించినవి.

ప్రభుత్వ పరిశ్రమల మేనేజిమెంట్లు పారదర్శకంగా అధికార వికేంద్రీకరణను ప్రజాస్వామిక వ్యతిరేకధోరణిని ప్రత్యేకంగా కార్మిక వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తూవు డటం ఈ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులందరికీ స్వానుభవం ద్వారా తెలుసు

ప్రభుత్వ పరిశ్రమల విస్తరణకు ప్రజాస్వామ్య పద్ధతులలో వ్యవహరించే మేనేజిమెంటు కార్మికులపట్ల నిరాటంకతీతోకూడిన విధానమూ అవసరమనే విషయం ప్రభుత్వం ఇంతవరకు గుర్తించలేదు

మేనేజిమెంట్లలో అవినీతి కులమత తత్వం నిరంకుశ వైఖరి విపరీతంగా వ్యాపించాయి

మేనేజిమెంట్లు కార్మిక వ్యతిరేక విధానం వల్ల కార్మికులకు అసలు ప్రభుత్వరంగంపట్లే ద్వేషం పెరిగే ప్రమాదమేర్పడింది

పై వాటిని ప్రభుత్వ పరిశ్రమల మేనేజిమెంట్లలో ఏదీ ఇంతవరకు పనివారికి ప్రాతినిధ్యం వహించే యూనియన్‌ను గుర్తించలేదు పైన పేర్కొన్న యూనియన్ నాయకులతో అయా పరిశ్రమల మేనేజిమెంట్లు అవసరంపచ్చినప్పుడల్లా సంప్రతింపులుజరుపుతూనే వుండినా వీటిని అధికారయుతంగా ఇంతవరకు గుర్తించడం జరగలేదు

హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు "హెచ్ యం టి కార్మిక సంఘం' ఐ యన్ టి యు సి యూనియనుల సంఘసంస్థను గుర్తించింది ఇది కులతత్వంతో ఏర్పడిందేకాక ఉద్యోగులెవ్వరూ దీనిని బలపరచడ లేదు

ఇటీవల ఈ ఫ్యాక్టరీలో సహకార సొసైటీ ఎన్నికలు జరిగాయి హెచ్ యం టి కార్మిక సంఘం ప్రతినిధులు చిత్తుగా ఓడిపోయారు హెచ్ యం టి ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నిస్థానాలకు అత్యధిక సంఖ్యలో ఎన్నుకోబడ్డారు కాని మేనేజిమెంటు మాత్రం తమ చెప్పుచేతల్లో వున్న కార్మిక సంఘాన్ని" గుర్తిస్తున్నామని అంటేకాదు నిజమైన యూనియన్‌ను విచ్ఛిన్నం చేయడానికి కూడ పూనుకొన్నారు.

హెచ్ యం టి ఫార్జ్ ప్రాంతంలో హెచ్ యం టి ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ యస్ కృష్ణన్ ప్రవేశించరాదని దేశరక్షణదళం నిబంధనల క్రింద ఉత్తర్వు జారీచేశారు

అందువల్ల సదివారిలో అత్యధికశాతం కార్మికులకు ప్రాతినిధ్యం వహించే యూనియన్లను మేనేజిమెంట్లు గుర్తించాలనే ఉమ్మడి కోర్కెకు ప్రత్యేక ప్రాముఖ్యమున్నది

మరొక కోర్కె ఉద్యోగభద్రతకు సంబంధించినది.

పోలీసు రిపోర్టుపై మేనేజిమెంటు తన ఇష్టంవచ్చినవారిని ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలనో లేక ఏదో రాజకీయ పార్టీకి చెందినవాడనో ఆరోపణచేసి దానినుండి తొలగిస్తున్నది.

ఈ పద్ధతికి స్వస్తిచెప్పాలని కూడా ఉద్యోగులు కోరుతున్నారు

ఇదికాక ఫ్యాక్టరీ ఆర్జిస్తున్న లాభాలను అనుగుణంగా బోనస్ చెల్లించాలనీ కనుక కర్మాన్ని జీతవత్యయసూచికకు తోడించాలని వేతనాలు పెంచాలని మొదలగు కోర్కెలపై ఆందోళన సాగుతున్నది.

శ్రీనగర్‌లో మార్చి 14 న ఒక పాఠశాల భవనం కూలిపోయింది.

సింహళ ఎన్నికల్లో అమెరికా, బ్రిటన్లజోక్యం

అభివృద్ధికరపక్షాలకు వ్యతిరేకంగా డబ్బు గుమ్మరించి, అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు శ్రీమతి సిరిమావో వెల్లడి

కొలంబో మార్చి 15

ఈ నెల 22 వ తేదీన సింహళంలో మధ్యంతర పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి దేశంలోని 47 లక్షలమంది ఓటర్లు ఆనాడు అతిముఖ్యమైన ఎన్నికసందర్భంగా పోలింగులో పాల్గొంటారు బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాద వర్గాలూ దేశంలోని బ్రిటిష్ గుత్తవ్యాపార సంస్థలూ ఈ ఎన్నికల విషయంలో ఎటువంటి దుష్ప్రేరణను నిర్వహిస్తున్నదీ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఒక ప్రసంగంలో వెల్లడిచేశారు

శ్రీమతి సిరిమావో నాయకత్వం వహిస్తున్న శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ శ్రీ లంక సమ సమాజపార్టీ (ట్రాట్స్కీయిస్టు పార్టీ) కమ్యూనిస్టుపార్టీల ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొని ఐక్యంగా పోటీ చేస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే

ఈ గ్రూపుకి ఎటువంటి లభించకుండానూ శ్రీమతి సిరిమావో ప్రభుత్వం తిరిగి ఏర్పడకుండానూ చేసేందుకు బ్రిటిష్ అమెరికా సామ్రాజ్యవాదులూ దేశంలోని గుత్తవ్యాపార వర్గాలూ స్వదేశ విదేశ గుత్తపెట్టుబడి దారుల యాజమాన్యంకిందఉన్న పత్రికలూ సర్వశక్తులూ కృషిచేస్తున్నాయన్న విషయం అమె ప్రసంగంలో ప్రస్తుతమయింది

ఈ వర్గాలు ఓటర్లను కొనివేయడానికి డబ్బును విపరీతంగా ఖర్చుపెడుతున్నారనీ బ్రిటిష్ అమెరికన్ ఏజెంట్లు అనేక రూపాల్లో లోక్యం కలిగించుకొంటున్నారనీ శ్రీమతి సిరిమావో తన ప్రసంగంలో బయటపెట్టింది తన ప్రభుత్వంపైన ప్రజలలో అనుమానాలను రెచ్చగొట్టడానికి బ్రిటిష్ అమెరికన్ ప్రచారకులు అనేక అక్కృత్యాలను వ్యాపింపజేస్తున్నారనీ దేశంలోని అభివృద్ధి నిరోధక పత్రికలు వార్తాసంపర్కం వీటిని విరివిగా ప్రచారం చేస్తున్నాయనీ అమె తెలిపింది దేశంలోని ప్రధాన నౌకా స్థావరమయిన ట్రింకోమలీని చైనాకు అప్పగించి వేయడానికి తాను చైనా ప్రభుత్వంతో ఒక రహస్య ఒప్పందం చేసుకున్నట్లు ఇటీవల వెలువడిన ఒక వదంతి ఈ బ్రిటిష్ అమెరికన్ అసత్య ప్రచారంలో ఒక భాగమని అమె వివరించింది అవార్డ పూర్తిగా అసత్యమని మరొకసారి నొక్కివక్కాణించింది

ఇటువంటి దుష్ప్రచారానికి ప్రజలు మోసపోరు అనే దృఢవిశ్వాసాన్ని అమె వ్యక్తం చేసింది.

మరి 14 మంది అస్సాం సెక్రటేరియట్ ఉద్యోగుల సస్పెన్షన్

షిల్లాంగ్ మార్చి 14

అస్సాంరాష్ట్ర సెక్రటేరియట్ వుద్యోగులు మరి 14 మందిని అస్సాంప్రభుత్వ సస్పెండు చేస్తూ ప్రకటించింది. తమ విధులను సరిగా నిర్వర్తించ లేదన్న కారణంగా ప్రభుత్వం వీరిని సస్పెండుచేసింది

ఇంతవరకు 28 మంది సస్పెండుచేశారు వేతనాల సవరణ సిఫారుసులను అమలు జరపడంపై అస్సాము సెక్రటేరియట్ ఉద్యోగులు గత 12 రోజులుగా సమ్మె జరిపారు ఉద్యమాన్ని సాగిస్తున్నారు కాంతియాతంగా జరుగుతున్న యీ సమ్మెలో పెయ్యిమంది ఉద్యోగులు పాల్గొన్నారు

ఈ ఉద్యోగుల సంస్థ సంయుక్త కార్యాచరణ సంఘం గత రాత్రి సమావేశమయింది

తమ కోర్కెలు పాటించబడేవరకు తాము యీ సమ్మెను కొనసాగిస్తామని ఉద్యోగులు గట్టిగా నిశ్చయించుకొన్నారని యీ సంస్థ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అన్నారు. సమ్మెపై సమీక్షకూడా చేశామని ఆయన తెలియజేశారు సస్పెన్షన్‌లను ప్రభుత్వం యెక్కువ చేస్తున్నందుకు తమ విధానాన్ని తెలియచేస్తూ ప్రభుత్వం గౌరవప్రదంగా సంప్రతింపులు ప్రారంభించాలని యీ ఉద్యోగుల సమావేశంలో తీర్మానించారు

వేతనాల కమిటీ రిపోర్టులో అసంబద్ధమైన విషయాలను సమీక్షించడానికి ఒక సంఘాన్నిచేయాలని క్రమశిక్షణా దర్యలను

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

స్త్రీ విద్యాభివృద్ధికి హైద్రాబాద్ గోష్ఠి రూపొందించిన సిఫార్సులు

స్త్రీ విద్యాభివృద్ధి గురించి గత సెప్టెంబరులో జరిగిన గోష్ఠిలో చేయబడిన సిఫారసులను మహిళాభ్యుదయం పాఠకులకు ఈ సంచికలో అందజేస్తున్నాము

వీటిని చదివితే "ఆహా! ఎంత అదర్శంగా ఉన్నాయి" అని అనిపించడం సహజం ఇందులో కొత్తసూచనలను ఏఒకవంతు అమలు చేసినా నిజంగా ప్రభుత్వాన్ని అభినందించవచ్చు

కాని మనకు వాస్తవాలు ఏమిటో తెలుసు మహిళా ఉపాధ్యాయినులు పల్లెటూళ్ళలో ఎన్నెన్ని అవస్థలు పడుతూ తమ ఉద్యోగాలు చేస్తున్నారో సోదరీమణులకు తెలియనిదికాదు

ఈ సిఫారసులను ఎంతవరకు ఎపుడు అమలు చేస్తుందో కానన సభ ప్రశ్నోత్తరాలలో ముఖ్య మంత్రి ఇదమిద్ధంగా చెప్పినట్లు కనబడదు

కాని కొన్ని ముఖ్యమైన సిఫారసులను ఈ గోష్ఠి వారు చేశారు కనుక ఇందుపై ప్రతిచోటా ఆందోళన ప్రారంభించి ప్రభుత్వానికి ప్రజాభిప్రాయం తెలియ జేయడం అవసరం కనుక సోదరీమణులుతమ అభిప్రాయాలను తెలుపగోరు తున్నాము

ముఖ్య కత శేడీ సోమవారం నాడు కానన సభ ప్రశ్నోత్తరాలు సమయంలో ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ స్త్రీ విద్యాభివృద్ధి గురించి గత సంవత్సరం సెప్టెంబరులో హైద్రాబాద్‌లో ఒక ప్రత్యేక గోష్ఠి జరిగిందనీ అందులో కొన్ని సిఫారసులు చేయబడినాయనీ తెలియ జేశారు

స్త్రీ విద్యాభివృద్ధి కోరే వారికి అనక్తి దాయకంగా ఉంటుంది గనుక వికరాలను దిగుక ఇస్తున్నాం.

1964 సెప్టెంబరు 19 20 శేదీలలో హైద్రాబాద్‌లో జరిగిన, ప్రజాసహకారాన్ని ఈ దిగువ విషయాలలో తీసుకోవాలని అందులో సూచించారు

బాలికలకు ప్రత్యేక పాఠశాలల నిమిత్తం భవనాలు నిర్మించాలి ఇందుకు గ్రామస్తులు స్వయంగా పూనుకునేటట్లు చేస్తే వారిలో అనక్తి కలుగుతుంది.

విద్యార్థినులకు మహిళా టీచర్లకు వల్లెటూళ్ళలో గృహవసతి అవసరం అందుకు పల్లెటూళ్ళలో ప్రత్యేక హాస్టళ్లు ఏర్పరచాలి.

వివాహిత స్త్రీలను పల్లెటూళ్ళలో టీచర్లుగా పని చేయుటకూ ప్రోత్సహించాలి గ్రామాలలో పారాశాల పనులు చేసేసమయాన్నం

జూనియర్ టెక్నికల్‌స్కూళ్ళను నెలకొల్పాలి

వెకండరీ విద్యా దశలో పై సాంకేతిక శిక్షణాపథకాలను ప్రవేశ పెట్టడమే కాక జాతీయ విజ్ఞానంలోకూడా ప్రత్యేకం కోర్సులు ఏర్పరచాలి

మహిళా టీచర్లు

నేడు మహిళా టీచర్ల కొరత ఎక్కువగా ఉన్న దృష్యా ఈ దిగువ వారికి ఉద్యోగాలు యివ్వడంలో ప్రథమావకాశాలు యివ్వాలి

1 ట్రైనింగ్ పొందిన మహిళా టీచర్లు 2 ఉద్యోగ విరమణ కాలం గడిచిన టీచర్లు (3) ఉద్యోగ విరమణ వయస్సు దాటకనే విరమించుకొన్న మగ టీచరు. (4) ట్రయినింగ్ పొందని స్త్రీలు (వీరికి ముందు టీచర్లు ఉద్యోగాలు యిచ్చి ఆ తరువాత ట్రయినింగుకు పంపించాలి.) (5) ట్రైనింగ్ పొందిన మగ టీచర్లు

గ్రామీణ ప్రాంతాలలో కల్గించవలసిన ప్రత్యేక సౌకర్యాలు

మహిళా టీచర్లకు పల్లెటూళ్ళలో ప్రత్యేక సౌకర్యాలు కలించాలి

గృహవసతిలేనిచో అక్కడ ప్రత్యేకగృహ యివ్వాలి

పంక్షిప్త (కండెన్సు) కోర్సులు చదివిన వారికి టీచర్లుగా ఉద్యోగాలు యివ్వాలి వారు మెట్రిక్ స్థాయివరకే వారివయసు పరిమితి సరళపరచబడింపాలి

సంక్షిప్త కోర్సులను సౌకర్యమైన విధ్యార్థులు ఎక్కువమంది నెలకొల్పాలి. టీచరులవిద్యార్థులు నిమ్నత్తి కనీసం 1; 25 కి తగ్గింపాలి గరిష్ట పరిమితి 1;30 ఉండాలి

ట్రెనింగ్ పాఠశాలలలో ప్రస్తుతం ఉన్న రెండేళ్ళ కాలమును ఒక సంవత్సరానికితగ్గించాలి

మహిళా టీచర్లందరికీ ఉచిత గృహవసతి సంవత్సరానికి రు 60/- బట్టల ఎలవెన్సు యివ్వాలి

ఎలిమెంటరీ గ్రేడ్ టీచర్లకు కనీస జీతం రు 100- సెకండరీ గ్రేడ్ రు 125/- ఉండాలి గ్రామాలలో పనిచేస్తే అందుకు ప్రత్యేక ఎలవెన్సు 25/- యివ్వాలి సిటీ ఎంవెన్సు రద్దుచేసి ఎల్లటూళ్ళలో పని చేయడానికి ప్రోత్సాహం నిమిత్తం గ్రామ ప్రాంతాల ఎలవెన్సు ప్రవేశపెట్టాలి

మగపిల్లల స్కూలులో కనీసం ఒక మహిళా టీచరును నియమించాలనే నిబంధనను అచ్చితంగా పాటించాలి

బాలికల విద్య: ఆర్థికమైన ఇబ్బందులు

బాలికల విద్యా ప్రమాణము బాలుర కంటె చాల తక్కువ స్థాయిలోవున్నది. స్త్రీల కళాశాలలు ప్రస్తుతము నిర్మించుచున్నారు 4 వ ప్రణాళిక అభివృద్ధినా చాల బాలికల విద్యాస్థాయి సమానమైతే అందరము ప కోషించుటకు సిద్ధమే

అనేక కుటుంబాలలో ఉన్న బాలికలు ఆర్థిక ఇబ్బందులవల్ల 8 9 10 తరగతులు చదువుకొని విరమించుకొనుచున్నారు. పేద మధ్యతరగతి బాలికలు ఆర్థిక ఇబ్బందులవల్లనే విద్య మధ్యలో మాని, తల్లి దండ్రికి కూలి నారీలకు, ఇంటి పనులకు ఉపయోగ పడుచున్నారు. వయస్సు వచ్చిన పిల్లలై శేపెండ్లిండ్లు చేయుచున్నారు ఇట్టి పేద మధ్యతరగతి బాలికలకు హయ్యర్ గ్రేడు ట్రైనింగ్‌కు ఉద్యోగులుగా తయారు చేయుటకు కొంతకాలము హయ్యర్ గ్రేడు టీచరు ట్రైనింగ్ అనే జిల్లా స్థాయిలో వుంచి, అర్హులు పెట్టా కొన్న స్త్రీలందరికీ పీట్లు లభించునట్లు ప్రభుత్వము సావకాశము కలుగజేయాలి.

ట్రైనింగ్ ఫీస్ అంటా ఉద్యోగాలు దొరుకుట మహాకష్టము స్త్రీలు ఉద్యోగాలు లేక ఎంతోమందినిరుద్యోగులుగాఉండవచ్చును ఉద్యోగం దొరికినా ఎక్కడో మారుమూల పనకులులేని ప్రదేశములో పీటు ఇస్తారు ఆ పీటు కొరకు అధికారులకు లంచాలు ముందేముట్టజెప్పాలి ప్రభుత్వముఉపాధ్యాయులకే జీతములుగాని గృహవసతిగాని వారి బిడ్డలకు సౌకర్యములు కలుగజేయాలన్న మహాదాదవచుచుందురు ప్రభుత్వానికిపైన్నాఇబ్బంది కలిగిన అన్నిబాధ్యతలు వీరిపై పెట్టుదురు భారి పొడుగుగా తీర్చిదిద్దుతామని మన్మువేదికలమీద ప్రశంసిస్తూ చెప్పి కార్యరూపములో కక్షలు సాధి తుదు పీదైనా హక్కు కోంశే కమ్యూనిస్టు అనే భావములో నిందలు వేస్తారు ప్రభుత్వం టీచర్ల విషయములో చాల శాన్యము వహించుచున్నది వారిమీదనే ప్రతి అధికారుల ఒత్తిడులు అజ్ఞలు జారీచేస్తారు వారి అధికారము చెలాయింపులు చేసికొంటారు సహాయము చేయాలన్న అర్థిక ఇబ్బందులు చెప్పి పూరుకుంటారు.

అనేక పల్లెటూరులలో ఉపాధ్యాయినులకు గృహవసతి ఉండదు హరిజనులైతే ఎక్కడో హరిజన వాడలలో చాలి చాలని ఇండ్లలో నివసించాలి ఉపాధ్యాయినులైనచో ఇబ్బంది పడుతారు, అవివాహిత అయితే మరీ ఇబ్బంది, పాఠశాలలు, వెల్‌ఫేరువి అని బోర్డులని అని ఆయా స్థాయిలలో నిర్మించి ఆ యా స్థానములకు ప్రత్యేక తరగతులు వారిని నిర్మించుచున్నారు హరిజన ఉపాధ్యాయినుల విషయం మరీ కోదనీయము

ఉపాధ్యాయులు గ్రామ పెత్తన దార్లకు లోబడినవిధేయులు సహాయతీర్థాన్యమన్నమహాలక్ష్యం ఇలా గ్రామ పెత్తందార్లరాజ్యమయింది ప్రస్తుతం స్వార్థపరుల చేతులలో చిక్కింది టీచర్లు ఎవరో ఒకరితో పొత్తు పెట్టుకొనియుండాలి వారిద్వారా ఇబ్బందులు చెప్పుకొనాలి హరిజనకులాల ఉపాధ్యాయినులకు అట్టి వసతులంటూ వుండవు

వెల్‌ఫేరు పాఠశాలలు కలెక్టర్ల అధీనత్యములో వున్నప్పుడు అన్ని వసతులు గలుగజేయుచుండేది వెల్‌ఫేరు పాఠశాలల పిల్లలను పిలచుటకు కండక్టర్లను వేయమంటే వెళ్ళేవి గ్రాంటు లేదంటారు

పంచాయతీ సమితి ప్రసిడెంట్లు పరిపాలనా విధానములు తెలియక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల మీద అధికార పదీ యుటారు వారిని అధికారములు చేయబడవలన ఇన్‌స్పెక్టర్లు లందాం స్త్రీల విషయంలో అవినీతి పంచాయతీ సమితులలో యెక్కువై పదమునది వ్యవసాయ దేశము పేద మధ్యతరగతులవారు వ్యవసాయ కూలీలుగా జీవించుదుకు. సంవత్సరము పొడవున పనులు లేక 6 మాసములు వస్తులకో వుంటారు.

పాస్టుపైముఉపాధ్యాయినులవసతికల్పించి ఇతర ఉపన్యస్తులు కల్పించి వారి కుటుంబాలకు సహాయపడినచో అది శ్లాఘింపదగ విషయమే

—ఒక ఉపాధ్యాయిని

మనలో మనం

భోజన సౌకర్యం కలిస్తే ఎక్కువమందిని ఆకర్షింతవచ్చు.

ప్రజలలో ప్రబోధం తీసుకు రావడంకూడా అవసరం, అందుకు పథకం రేడియో ప్రసంగాలు సినిమాస్లైడ్‌ల ప్రదర్శన కరపత్రాలు తగైరా ఏర్పాటు చేయాలి

మాధ్యమిక ఉన్నత పాఠశాలలలో అడపిల్లలు ఎక్కువగా చేరడానికి ఈ దిగువ మార్గాలను అమలుచేసేసమయం ఆలోచించాలి

పల్లెటూళ్ళలో వ్యవసాయ తరుణాలకు అనుగుణ్యంగా సెలవులు మార్పు చేయాలి, స్కూలు పనిగంటలుకూడా అనుగుణ్యంగా మార్చాలి

అడపిల్లలను స్కూళ్ళకు పంపించకపోవడానికి ఆర్థిక యిబ్బందులు ఒక ప్రధాన కారణం గనుక స్కాలర్ షిప్పులు స్పెషల్ ఫీజులలో మినహాయింపులు ఉచితంగాపాఠ్య పుస్తకాల సరఫరా యూనిఫారం దుస్తుల ఉచిత సరఫరా మున్నగునవి తప్పక యిచ్చేటట్లు చూడాలి. విద్యార్థి వసతేను పెంచి ఏర్పరచాలి ముఖ్యంగా మాధ్యమిక ఉన్నత పాఠశాలల్లో ముఖ్యంగా ఇవి ఏర్పరచాలి

కో సంవత్సరాలు ఉపాధ్యాయినిగా పని చేయడానికి అంగీకరించే వరకునే హైస్కూళ్ళలో విద్యార్థినులకు స్టయిపెండ్లుయిచ్చే పద్ధతి ప్రవేశపెట్టాలి హైస్కూలు తరువు ప్రైవేటింగ్ అయ్యేవరకు వీరికి అటువంటి పంపెండ్లు యిస్తూండాలి.

వర్కింగ్ చాలసేవికలు గ్రామసేవికలు మున్నగు వృత్తులలో శిక్షణ పొందదలచిన వారికిసూడా యిటువంటి స్టయిపెండులు ఇచ్చే విషయం ఆలోచించాలి.

ట్రయినింగ్ పూర్తిచేసిన తరువాత 5 ఏళ్ళు సర్వీసు చూసిందాలనే వరకును అవసరమైతే 3 ఏళ్ళకు తగ్గించవచ్చును

తరువుకు చూసే తమ తీరిక కాలంలో పనిచేసుకొని కొంత భృతి సంపాదించడానికి బుక్ బైండింగ్ మధ్యాహ్నంపోజనంలో మంట వడన ఆఫీసులో పార్టు టైము పనులు మున్నగునవి కల్పించే విషయం ఆలోచించాలి

స్త్రీల పాఠశాలల్లో గృహశాస్త్రం సంగీతం నృత్యం టైపురైటింగ్ మున్నగునవి ఎక్కువగా ప్రవేశపెట్టాలి 13 - 15 సంవత్సరాల వయస్సులో సహవిద్య వాంఛనీయం కాదు. అందుచేత 8 వ తరగతినుండి పై తరగతులవరకు వేరే హైస్కూళ్ళు ఏర్పరచడం మంచిది.

జూనియర్ టెక్నికల్ స్కూళ్ళు

ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ వాచ్‌రిపేరింగ్ టైప్‌రైటర్ల మరమ్మత్తు ఎలక్ట్రానిక్స్ అడ్డికం డిజైన్లు మున్నగునవి నేర్చడానికి వసతి యివ్వాలి గృహవసతి (క్వార్టర్లు) ఉండే అందులో నివసించడం లేదా వేరే నివసిస్తే అద్దె ఎలవెన్సు యివ్వడం చేయాలి.

ట్రైనింగ్ దశ దాటిన తరువాత పేదకుటుంబాలలోని అర్హతగలిగిన బాలికలకు ప్రభుత్వ వ్యయంతో చదువు చెప్పించడం సెకండరీగ్రేడ్ కూడా పూర్తిచేయడం తిరిగి కనీసం రెండేళ్లు అ పూళ్లోనే పనిచేసే షరతుపై పై పద్ధతిని అవలంబించాలి

పల్లెటూళ్ళలో చదువుకునే అడపిల్లలకు స్కూలునుండి యింటికి రాపోను కనాణా అద్దెలు యివ్వాలి

ప్రతిజిల్లాలో పాలిటెక్నిక్

స్త్రీలకు ప్రతి జిల్లారోను ప్రత్యేక పాలిటెక్నిక్‌లు నెలకొల్పాలి

ప్రతి కాలూకాకు స్త్రీల జూనియర్ టెక్నికల్ పాఠశాలలుండాలి.

ఇటువంటి పాలిటెక్నిక్‌లు, టెక్నికల్ స్కూళ్ళు ఉన్నచోట్ల మాధ్యమిక పాఠశాలను వుండాలి అందుకు తగిన మార్పులు సాంకేతిక తరగతులు ఉండాలి.

ఉపాధ్యాయినుల శిక్షణ

శిక్షణ పొందిన ఉపాధ్యాయినుల కొరత తీరడానికి ప్రతి కాలూకాకు ఒక ట్రైనింగ్ పాఠశాల నెలకొల్పాలి

తెలంగాణాజిల్లాలోని ట్రయినింగ్ పాఠశాలలో కాలియుంటే ఆంధ్ర ప్రాంతంలోనివారికి

విజయనగరం పట్టణ మహిళా విద్యాలయంలో శిక్షణపొంది 1965 మార్చిలో మెట్రిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినులు కూర్చున్నవారు మహిళా సంఘ కార్యులు శ్రీమతులు కమలమ్మ పిల్లమ్మ లక్ష్మీ పాణిత్రి గారలు, ఉపాధ్యాయిని

ఢిల్లీలో కూచిపూడి భామకలాపప్రదర్శనం

న్యూఢిల్లీ మార్చి 8

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన భారత రాజధాని నగరంలో కూచిపూడి నిర్దేంద్ర కళాక్షేత్రమునకు చెందిన కళాకారులు శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారి దర్శకత్వమున సత్యభామనములో మార్చి 6 7 తేదీలలో భామకలాపాన్ని ప్రదర్శించారు.

అనేక విదేశీ ప్రతినిధులు పత్రికా రచయితలు ఈ నృత్యనాటికను చూచి కూచిపూడి నాట్యసంప్రదాయమును కొనియాడారు

నాదస్వర విద్వాంసునికి చీరాలలో సన్మానం

చీరాల మార్చి 14

చీరాల నటరాజ కళాసమితి ఎనిమిదవ వార్షికోత్సవం మార్చి 14 వ తేదీన జరిగింది ఆ సందర్భంలోనే నాదస్వర విద్వాన్ శ్రీ అలివేలు వెంకయ్యగారికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వనల సూర్యదండ్రరావు అధ్యక్షతన సన్మానసభ జరిగింది విజయవాడ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి సభను ప్రారంభించారు.

చామర్లకోటలో సాహిత్య సభ

చామర్లకోట మార్చి 11

స్థానిక విజ్ఞానమండలి ఆధ్వర్యాన విన్న సాహిత్యసభ జరిగింది. సభకు శ్రీ జి రోసిరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీ విష్టుభట్లకృష్ణమూర్తి శాస్త్రి తిక్కన విరాటపర్వం మీద ప్రసంగించారు

జిల్లాకలెక్టర్ శ్రీ కె బి. లాల్ వీడ్కోలుసభ

నల్లగొండ మార్చి 9

నల్లగొండజిలా కలెక్టరు శ్రీ కె బి లాల్ పదవీవిరమణ కాలంలో కార్యదర్శిగా విధి నిర్వహించినందున వారుఇక్కడనుండి వెళ్లిపోతూ వున్న సందర్భంలో నల్లగొండజిల్లా పరిషత్తు ఆధ్వర్యాన గతనెల 26 వ తేదీన వీడ్కోలు సభ ఏర్పాటుచేయబడింది.

దీనికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అడుగుల లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతవహించారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌పై కఠిన చర్యలు

శ్రీనగర్ కాంగ్రెస్ కార్యకర్తల సభ సమర్థన

శ్రీనగర్ మార్చి 14

కాశ్మీర్ ప్రభుత్వం ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలమీద తీసుకున్న దర్యంను సమర్థిస్తూ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో తీర్మానించారు

ఈ సభకు దాదాపు 3 వేలమంది కార్యకర్తలు హాజరయ్యారు దేశంలో ఏ రూపంలో నైనాసరే వ్యక్తమయ్యే వేర్పాటు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సభలో తీర్మానించబడింది.

రాజకీయ ప్రతికక్షులపై ప్లెబిసైట్ ఫ్రంట్ సాగిస్తున్న పాసిస్టు దర్యంను విరసిస్తూ సభలో తీర్మానం చేయబడింది

లండన్‌లో షేక్ అబ్దుల్లా కాశ్మీర్‌ను స్వతంత్ర రాజ్యంగా చేయాలని కోరుతూ ప్రసంగించడంవల్ల కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తూ తీర్మానించారు

డాల్టన్‌గంజ్‌లో 'పౌరహక్కులదినం'

యస్ యస్ పి నాయకత్వాన

డాల్టన్‌గంజ్-బీహార్ మార్చి 14

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకత్వాన డాల్టన్‌గంజ్ నగరంలో 'పౌరహక్కులదినం' పాటించారు ఈన దర్శగా కార్యకర్తలు ఊరేగింపు బయలుదేరి నగరంలోనిఖిల్లీపు పైన్సు బోర్డులన్నింటికీ రాదుపూరాక ఈ ఊరేగింపును నటుమాయ జిల్లా యస్ యస్ పి కార్యదర్శి శ్రీ పూర్ణచంద్ర నాయకత్వం వహించారు

తర్వాత బహిరంగ సభ ఏర్పాటు చేయబడి ది అధికార భాషగా హిందీని ఉపయోగించాలని కోరుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది

హైవేస్ కార్మికులకు చేసిన వాగ్దానాలు

వెంటనే అమలు జరపాలని యూనియన్ కార్యవర్గం డిమాండు

అమలాపురం మార్చి 10

పర్మనెంటు చేయడం ఉద్యోగ సౌకర్యాలు ఉద్యోగ విరమణ సౌకర్యాలు మొదలగు వాని విషయమై ప్రభుత్వం తాను చేసిన వాగ్దానాలను అమలుజరపవలెనని లేనిచో కార్మికుల ఆందోళన నెదుర్కోవలసి వుంటుందని కాకినాడ డివిజన్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగిన సమావేశంలో హెచ్చరించింది

కాకినాడ డివిజన్ హైవేస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర సమావేశము మార్చి 7వ తేదీన ఉపాధ్యక్షులు శ్రీ వి సూర్యనారాయణ రాజు అధ్యక్షతను అమలాపురంలో జరిగింది. డివిజన్ హైవేస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ప్రదేశ్ కార్యవర్గ సమావేశ నిర్ణయాలు వివరించారు.

గ్యాంగు మజ్దూర్లను పర్మనెంటు చేస్తామని ఎన్నోసార్లు ప్రకటించినా తీనాటికీ పర్మనెంటు చేస్తూ ఆర్డరు జారీచేయలేదు ఇంక్రిమెంట్లు అమలు జరపబడలేదు రోడ్ ఇన్‌స్పెక్టర్లకు, పెక్‌నిక్ పనివారలకు ఇంక్రిమెంట్లు అమలు జరపని కారణంగా వారికి పెరగవలసిన కడుపుభత్యం పొందలేకపోతున్నారు ఈ జాప్యంవల్ల ప్రభుత్వం పనివారలకు బోలెడంత బకాయి పడివుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం కదలి ఈ నెలాఖరులోపలో బకాయితో సహా చెల్లించాలని సభ తీర్మానించింది

అలాగున అమలువరచనిచో 1965 ఏప్రియల్ నెలనుండి తీవ్రఆందోళన కొనసాగించాలని నిర్ణయించింది.

ప్రదేశ్ యూనియన్ జనవరి 8 వ తేదీన చీఫ్‌ఇంజనీరుగారికి ఇచ్చిన మెమొరాండంలోని కోర్కెలపై తగు దర్యంను తీసుకోవాలని ప్రభుత్వంవారిని కోరుతూనూ వెంటనే జీతాలు పునర్నిర్ణయించడం పర్మనెంటు, ఉద్యోగ సౌకర్యాలను విరమణ సౌకర్యాలు వగైరా అమలుపర్చాలని కోరారు

డివిజనల్ యూనియన్‌ని పటిష్టంగా నిర్మించాలని డివిజన్ మహాసభ పీస్రియల్‌నెలలో జరపాలని తీర్మానించారు (వి వి)

రసాయనిక ఎరువుల నిపుణుల సంఘం

మంగళగిరి రాక

మంగళగిరి మార్చి 12

కేంద్రప్రభుత్వం నియమించిన రసాయనిక ఎరువుల నిపుణుల సంఘంలోని సభ్యులు వేట ఉదయం మంగళగిరి వచ్చారు

ఈ నిపుణుల సంఘానికి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి శివరామన్ చైర్మన్ ఇందులో కేంద్ర ఆహార వ్యవసాయశాఖకార్యదర్శి శ్రీ యం సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ రైతెక్కడు శ్రీ డి విశ్వనాథరెడ్డి సభ్యులుగా వున్నారు.

ఈ నిపుణుల సంఘం మంగళగిరి రాక సందర్భంలో మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ అన్నపురెడ్డి వెంకట్రామరెడ్డి వి డి వో శ్రీయం. శ్రీనివాసరావు వారికి స్వాగతం చెప్పారు.

తరువాత ఈ నిపుణుల సంఘం వ్యవసాయంలో అనుభవం గలవారి వద్దనుండి రైతులనుండి పాఠ్యాన్ని సేకరించింది

శ్రీ పోసాని ప్రకాశరావు శ్రీ అన్నే సంజీవయ్య శ్రీ యస్ పకీరయ్య శ్రీ బసవయ్య మొదలైనవారు సాక్ష్య మిచ్చిన వారిలోగలరు

మంగళగిరి ఏరియాకు రసాయనిక ఎరువులు ఎక్కువగా కావాలని, ఈ ఏరియాలో నాలుగు లేక ఐదు యకరాలు కలిగిన చిన్న రైతులే ఎక్కువగా వున్నారని, వీరు కూరగాయలు పసుపు మిర్చి వ్రత్తి చెరుకు మొదలైన పంటలు పండించుతారని అందువల్ల ఈ ఏరియా కిప్పుడు సేటాయించుచున్న 4650 టన్నుల రసాయనిక ఎరువులు కాలవని తమ అవసరాలకు సరిపడినన్ని ఎరువులు దొరకక రైతులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని చెప్పారు మంగళగిరి ఏరియాకు 15911 టన్నుల రసాయనిక ఎరువులు కేటాయించాలని కోరారు నిపుణుల సంఘ సభ్యులు రైతులను అనేక ప్రశ్నలు వేశారు పంటల దిగుబడినిగురించి భూసారంగురించి కంపోస్టు ఎరువులనుగురి చి, రసాయనిక ఎరువుల ప్రయోజనాన్నిగురించి సవరంగా ప్రశ్నించి తెలుసుకొన్నారు

పంచాయతీ సమితి ఏర్పాటుచేసిన కూరగాయల పరిప్రదర్శనాన్ని వారు తిలకించారు అల్పాహారవిందు అనంతరం వారు ఐజక్కడి నుంచి బయలుదేరి గుంటూరువెళ్ళారు (వి.వి.)

చేనేత సహకార సంఘాలరిబేటు

త్వరలో ఇప్పించగలమని డిప్యూటీ రిజిస్ట్రారు వాగ్దానం

సిద్దిపేట, మార్చి 10

మార్చి 6 వ మెదక్‌జిల్లా చేనేత సహకార సంఘముల త్రైమాసిక సమావేశము సిద్దిపేటలో జరిగినది. ఈ సమావేశమునకు స్థానికసంఘ అధ్యక్షులు శ్రీ వి రామచంద్రం బి ఏ ఎల్ ఎల్ బి. గారు అధ్యక్షత వహించారు

మెదక్‌జిల్లా చేనేత సహకార సంఘముల అధ్యక్ష కార్యదర్శులు మెదక్ సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు. సంగారెడ్డి సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు డిస్ట్రిక్టు కోఆపరేటివ్ ఆడిట్ ఆఫీసరు ఇతర సబ్ రిజిస్ట్రార్లు పీవర్సు ఇన్‌స్పెక్టరుగార్లు పాల్గొన్నారు.

ప్రాథమిక సంఘముల ప్రతినిధులు తమ సంఘములు ఎదుర్కొనుచున్న ఇబ్బందులు తెలిపినారు ప్రాథమిక సంఘములకు రావలసిన రిబేటు రు 30 000 లు వెంటనే చెల్లించు ఏర్పాటుచేసి తక్కిన రిబేటు మార్చి అంతములోగ యిప్పించగలమని డిప్యూటీ రిజిస్ట్రారు గార్లు తెలిపినారు. పేర్ క్యాపిటల్ లాన్ మార్చి రెండవ వారంలో యిప్పించుటకు హామీ యిచ్చినారు. ఆడిట్ చేయబడిన సంఘముల ఆడిట్ పర్తికిటెల్లు వీలైనంత తొందరగా యిప్పించగలనని అడిట్ ఆఫీసరు తెలిపినారు ప్రాథమిక సంఘముల ఆర్థిక యిబ్బందుల దృష్ట్యా నేత కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లు ఎక్కువ నూలు కొనుటకు వీలుపడదని ఏకగ్రీవముగా తీర్మానించారు.

తేళవదాసుపాలెం గ్రామశాఖ సమావేశం

అంతర్వేదిపాలెం మార్చి 12

ఈ నెల 4 వ తేదీన రాజోలు కాలూకా తేళవదాసుపాలెం గ్రామ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ జరిగింది బొబ్బాయి మహాసభ నిర్ణయాలు రాష్ట్ర కమిటీ నిర్ణయాలు శ్రీ ఇ వేదానందంగారు వివరించారు సభ్యులు ప్రజా సంఘాల సభ్యత్వం చేరించుటకు. పార్టీ శ్రీ కృపాదాసుగారిని ఎన్నుకోవడం జరిగింది

ఉయ్యూరు ఏరియాలో లక్ష టన్నుల చెరుకు మిగులు

ఆడించడానికి మే 15 వరకు గడువు పొడిగించాలని డిమాండు

హైదరాబాద్, మార్చి 9

ఆంధ్రరాష్ట్ర చెరకు రైతుల సంఘం అధ్యక్షులు శ్రీ వై విశ్వేశ్వరరావుగారు ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ ప్రాంత చెరకు రైతుల సంఘం అధ్యక్షులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు జాయింటు సెక్రటరీ కాటగడ్డ వీరరాఘవయ్యగార్లు ఉయ్యూరు ఫ్యాక్టరీ ఏరియాలో యీ సీజనులో రైతులు పెంచిన చెరుకులు సుమారు అక్షరన్నులు ఆడకుండా మిగిలిపోయే ప్రమాదమేర్పడిందని అందువల్ల రైతులు దాదాపు 50 లక్షల రూపాయలు నష్టపడగలమని అందువల్ల ఉయ్యూరు ఫ్యాక్టరీ క్రషింగ్ సీజను మే నెల 15 వ తేదీ వరకు పొడిగించి మొత్తం చెరుకును ఆడునట్లు తగుచర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ మెమోరాండమును రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ బలరామిరెడ్డిగార్కి, చెరకు కమిషనర్‌గార్కి ఇచ్చారు

1 ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీకి కేటాయించిన ఏరియాలో ఈ ఏడు 20 వేల ఎకరాలలో చెరకు పండించారు ఇన్ని ఎకరాలలో చెరకు పండించటానికి కొంతవరకు ఫ్యాక్టరీ మేనేజిమెంటువారి ప్రోత్సాహమే కారణం ఈ సీజనులో మిగిలిపోయే చెరకును ఆడించగలమని వారు రైతులకు చెప్పారు

2 ఈ సీజనులో కనీసం 3 80 000 టన్నుల చెరుకును ఫ్యాక్టరీ ఆడించవలసి వుంటుందని షుగర్ కమీషనర్ నిర్ణయించారు ఫ్యాక్టరికి కేటాయించిన ప్రాంతంలో ఈ సీజనులో మొత్తం అరవై లక్షల టన్నుల చెరుకు లభ్యమవుతుంది. దీనిలో 50 వేల టన్నుల చెరుకును బెల్లం ఉత్పత్తికి వినియోగించగా మిగతా 5 50 000 టన్నుల చెరుకును ఫ్యాక్టరీలో ఆడవలసి ఉంది

ఈ సీజనులో ఆడనంగా ఆడటానికి తమకు 65 వేల టన్నుల చెరుకు కావాలని ఫ్యాక్టరీ మేనేజిమెంటు షుగర్ కమీషనర్‌ను కోరింది కమీషనర్ ఈ ఆడనవు మొత్తానికి అనుమతి యిచ్చారు కాని ఈ ఆడనవు మొత్తం చెరుకును ఫ్యాక్టరీలో పేరుహోల్డర్లకు మాత్రమే కమీషనర్ కేటాయించినట్లు తెలుస్తున్నది ఇది చెరుకు సప్లయి 1961 రెగ్యులేషన్ ఆక్షుక్రింద రిజిస్టరు కాబడ్డ చెరుకు ఉత్పత్తిదారుల ప్రయోజనానికు చాలా నష్ట కలిగిస్తుంది.

4 ఆడనంగా ఆడించడానికి అనుమతించిన ఈ చెరుకుతో కలుపుకొని 4 45 000 టన్నుల చెరుకును మాత్రమే ఆడించటం జరుగుతుంది ఇంకా సుమారు లక్ష టన్నుల వరకు చెరుకు ఆడించకుండా మిగిలిపోతుంది

5 ఈ ఫ్యాక్టరీ ఏరియాలో అనువాయితీగా బెల్లం తయారు చేయటం అనేది లేదు ఇక్కడ స్థానికంగా వుండే రైతులకు బెల్లం తయారు చేయటం కూడా తెలియదు అధికారి బెల్లం తయారుచేసే పరికరాలూ లేవు మిగిలిపోయిన చెరుకునుకూడా ఆడించకపోయినట్లయితే రైతులు చాలా ఇబ్బందులకు గురవుతారు. వారికి తీవ్రమైన ఆర్థికనష్టం కలుగుతుంది వచ్చే సీజనులో చెరుకు పండించే రైతులపై దీని ప్రభావం పడుతుంది

6 ఉత్తర భారతదేశంలో బెల్లం పరిశ్రమల పోటీవల్ల కొన్ని ఫ్యాక్టరీలకు ఆడించటానికి చెరకు లభ్యం కావటంలేదు కాని ఇక్కడి రైతులు అందుకు విరుద్ధమైన పరిస్థితిని యెదుర్కొంటున్నారు. దేశంలో పండదార అవసరం దృష్ట్యా చెరుకు ఉత్పత్తిదారులకు సహాయం చేయటానికి సకలదర్యలు ప్రభుత్వం తీసుకోవాలి

7 అనుమతించిన 4½ లక్షల టన్నుల చెరుకును ఏప్రిల్ 15 వ తేదీ నాటికి ఫ్యాక్టరీలో ఆడించటం జరుగుతుంది అందువల్ల మిగిలిపోయిన చెరుకును ఆడించటానికిగాను ఉయ్యూరు ఫ్యాక్

రేడియో

బుధవారం, మార్చి 17
శక 1886 ★ ఫాల్గుణ 26

విజయవాడ

395.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుదోదయం; ప్రసార శేషాలు: 6-40 అం వా: 6-45 కీరంబని 6-55 సూక్తిముక్తావళి: 7.00 వా: 7-15 దక్షరంగం: 7-30 వీణ 00 అం వా: 8-15 లలిత సంగీతం 30 హైదరాబాద్‌వలె: 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12 30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం: 1 30 లలిత సంగీతం: 1 40 హిం వా: 1 50 వా: 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 05 ప్రాం వా: 6-10 ప్రస్తుతాంశం, హైదరాబాద్: 20 గ్రామస్థులకు: 7-00 తె వా: 7-15 మన్మథులకు: 7-30 సరస వినోదిని: 7 45 సంగీతం (హిందీ): 8-00 నాటిక హైదరాబాద్ 30 పిల్మ్ సంగీతం: 8 45 వాద్యబృందం 56 ప్రస్తుతాంశం: 9-00 అం వా: 9-15 గ్రామస: 9-20 విరామ సంగీతం: 9-30 రేడియో 10 00 వీణ: 10-30 అం. వా 10-35 సమాప్తి జన గణ మన

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ ఎత్తరణ: 6-40 అం వా 6-45 భక్తిరంజని-తివిక్రమ విజృంభణం (పోతన భాగవతం నుండి): 6-55 సూక్తి ముక్తావళి - త్రివర్ణ పతాకం: 7-00 తె వా 7-15 సంకీర్తన - భక్తి పాటలు: 7-30 వీణ: 7-45 ఠుమ్రీ 00 అం వా 8-15 లలిత సంగీతం 30 టి. ఎ. ఎశ్వరావన్: 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికుల కార్యక్రమం 1 00 మహిళా సమాజం: 1 30 హరాయ్ బరోడేకర్: 1-40 హిం. వా 1-50 తె వా: 2 00 వాతావరణ సూచన, కన్నడ శ్రోతలకు: 2 10 ఉ వా: 2-20 సంకీర్తన్ శాస్త్రి: 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 3.05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హైదరాబాద్‌వలె: 7-00 తె. వా: 7-15 హైదరాబాద్‌వలె: 8-40 పరిచయ పత్రం: 8-50 ఈరోజు 7-30 చిత్ర కదంబం: 8-00 రైలు పెట్టె - నాటిక: 8-30 హైదరాబాద్ వలె: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం వా: 9-15 ఉ వా 9-30 ధ్వని రేలే: 10 00 ప్రకటనలతను 10-15 హోలీ పాటలు: 10-30 అం వా: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - బి

41.38 మీ (7250 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదరాబాద్ వలె: 7-45 సమాప్తి

60 12 మీ (4990 కిలోహెర్ట్జ్)

8-00 హైదరాబాద్ వలె: 9-30 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ వలె: 1-00 వయోలిన్: 1-30 హైదరాబాద్ వలె: 2-00 వయోలిన్: 2-30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సాయంత్రం: 6-00 హైదరాబాద్ ఎ వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హైదరాబాద్ ఎ వలె: 8-30 నవ్వు కాదు - నాటిక: 8-55 హైదరాబాద్ ఎ వలె: 9 15 చెప్పుకోతగ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వలె: 10-00 టి వి. విశ్వవారన్: 10-15 హైదరాబాద్ ఎ వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్ట్జ్)
60 98 మీ (4920 కిలోహెర్ట్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6 45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 వాద్య కోష్టి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం: 12-30 ప్రసార సమాప్తి

1-00 కదంబం: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం.వా: 6-05 మ ఎ.వలె: 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు - ఆంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6 30 శ్రీ అన్నమణి: 7-00 తె వా: 7 15 చిత్రగానం: 7 30 కాంచీపురం శి. ఎ. జ్ఞానసుందరం 7 45 రంగస్థలము నాకు నేర్పింది - ఎస్ జానకి ప్రవచనం: 8-00 సైలుపెట్టె - నాటిక: 8-30 మ. ఎ. వలె: 8-55 ప్రస్తుతాంశ: 9-00 అం. వా 9-15 అంగ్లమాన: 9 30 ధ్వని రేలే: 10-00 పాశ్చాత్య సంగీతం: 10 30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

మంత్రివర్గస్థాపనపై కేరళ కాంగ్రెస్ వైఖరి

పోటీపార్టీతో తాము కలవబోమని స్పష్టీకరణ

ఎర్నాకుళం మార్చి 14

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే తాము సహకరిస్తామనీ లేదా తిరుగుబాటు కాంగ్రెసును లీగుతో కలిసి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం ఇవ్వాలని పోటీ కమ్యూనిస్టు పార్టీతో కలిసి తాము మంత్రి వర్గం ఏర్పరిచే సమస్య లేదనీ కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె యం జార్జి నేడు పత్రికా విలేకరులతో అన్నాడు ఆయన ఇంకా ఇలా అన్నాడు

మా విధానంలో ఎట్టిమార్పు లేదు గత కేరళ ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెసు ప్రజాస్వామిక పార్టీలన్నిటిలోకి అత్యధిక ఓట్లు అత్యధికసీట్లు గెలుచుకున్నది అందుచేత మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడం కాంగ్రెసు యొక్క విధి

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

కాంగ్రెసు మంచి ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే కేరళ కాంగ్రెసు ఆ ప్రభుత్వానికి తన తోడ్పాటు ఇస్తుంది.

కేరళ కాంగ్రెసు కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వాన్ని స్థాపించాలని నిశ్చయించుకొనలేదు కాని సరియైన ప్రజాస్వామిక ప్రభుత్వం మాత్రం స్థాపించబడాలని వాంఛిస్తున్నాం 1960 లోను 1962 లో జరిగిన ఎన్నికలు ఆ అదేశాన్నే బయార్చుతున్నాయి

ఆయన ఇంకా ఇలా చెప్పాడు

భారత జాతీయ కాంగ్రెసు ఈ విధానానికి అంగీకరించి మంత్రివర్గాన్ని స్థాపించాలి లేక పోతే కేరళ కాంగ్రెసు - ముస్లింలీగులు కలిసి ఏర్పరచే మిశ్రమ ప్రభుత్వానికి తన సహకారం అందచేయాలి

కాంగ్రెసు తన కర్తవ్యాన్ని నిర్వర్తించకుండా తనకు మెజారిటీ వచ్చేలా ఓట్లు ఎయిన దుకు, కొంతమందికి వ్యతిరేకంగా రక్షణాని బదులు తీసుకోవాలనే విధానాన్ని చేపడితే అది ప్రజల అభిమానాన్ని తిరస్కరించినట్లే అవుతుంది

ప్రస్తుత పరిస్థితుల్లో మేము ఒక ప్రత్యేక విధానాన్ని మనసరించడానికి సిద్ధంగా వున్నాం కాని భారత జాతీయ కాంగ్రెసు మాత్రం తన కర్తవ్యాన్ని నిర్వహించుటకు సిద్ధంగా వున్నట్లు లేదు

రేపు త్రివేంద్రలో కేరళ కాంగ్రెసు వర్కింగు కమిటీ జాతీయ పార్టీల సమావేశమవుతున్నాయి అందులో మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి అధ్యక్ష పరిపాలనను అంతం చేయడాన్నిగురించి తుది నిర్ణయం తీసుకుంటాం

భారతదేశ రక్షణావసరాల దృష్ట్యా హోం మంత్రి మధ్య విశ్వాసంతో వ్యవహరించాడు అందుచేత నేను దాన్ని సామాన్యమైన విషయంగా ఎదుర్కోలేను

పోటీ కమ్యూనిస్టుల డిపెన్సన్ సమస్య దేశరక్షణ చట్టం క్రింద కోర్టులో వారిపై కేసులు దాఖలు చేయవచ్చునా? అనేది ప్రభుత్వం ముందున్న సమస్య దానికి ప్రజాభిప్రాయం సేకరణ కోర్టులో వివారణ జరపడమే పరిష్కారమైన పద్ధతి అన్నాడు

శ్రీ జార్జి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం యీ క్రింది విధంగా చెప్పాడు:

తాము ప్రభుత్వ నిర్మాణంలో పోటీకమ్యూనిస్టుల సహకారం అర్థించడంగాని లేదా పోటీ కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని ఏర్పర్చితే దాన్ని తాము బలపరచడంగాని లేదన్నాడు

ఏమైనప్పటికీ కమ్యూనిజం నేడు పోటీ కమ్యూనిస్టుల డిపెన్సాం సమస్యనేడు పోటీ కమ్యూనిస్టుల దేశభక్తతకు ప్రమాదంతెస్తాడు ఈవిషయంలోని నిర్ణయం తీసుకోవలసినవున్న కారికారిహోంమంత్రిమంత్రివర్గమూఅన్నాడు

కార్మిక సమస్యలమీద మున్సిపాలిటీల సాచివేత

మానాలనీ, కార్మిక ప్రతినిధులతో సంప్రదించి తక్షణం పరిష్కరించాలనీ శ్రీ జోశ్యభట్ల ప్రకటన

హైదరాబాద్ మార్చి 12

మునిసిపల్ కార్మికుల సమస్యలను ఆ కార్మికసంఘాల ప్రతినిధులతో చర్చించి తక్షణమే పరిష్కరించాలి అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ క్రింది ప్రకటన చేస్తున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికుల సమస్యలను చిరకాలంగా ప్రభుత్వం సానుభూతి దృష్టితో చూస్తూ వచ్చింది జీవితావసర వస్తువుల ధరలు చుక్కలంటుతున్న యీ దశలో మున్సిపల్ కార్మికులు యింకెంతమాత్రం తమ కోర్కెలు నెరవేర్చనిచో పనిహించి పూరు కొనడం సాధ్యం కాదని ప్రభుత్వం గమనించవలసి యున్నది

సక్రమమైన జీతాల చెల్లింపుకొరకు యీ మునిసిపల్ కార్మికుల యూనియన్‌లు చిరకాలంగా ఆందోళన చేస్తూ వచ్చాయి అయినా యీ తమకు అట్టి చెల్లింపు వారికి నిర్ణయించిన బడలేదు ప్రభుత్వ నాలవ తరగతి పనివారి వేతనాల చెల్లింపు కడుపు భత్యం వీటి కిమ్మని కోరితేకూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ వస్తోంది

ఇదిలా వుండగా మునిసిపల్ కార్మికులలో పారిశుద్ధ్య సెక్షన్ కార్మికుల మంది రోడ్డు పాయ్కు లైటింగ్ వగైరా తరగతి కార్మికులు యిష్టపేరుచేసి పనికి 'వర్కు బార్డిడ్' పని వారిని పేడుపెట్టి కడుపు భత్యంలో అన్యాయపుడు ఇస్తున్న పెంపుదలను వీరికి వర్తింపచేయకుండా ఘోర అన్యాయం చేస్తోంది.

రోడ్ పాయ్కు లైటింగు మొదలగు పనివారు తాత్కాలిక పనులు చేసేవారు కాదు వీరు యీ పనులను మెయింటెనెన్సు అనగా ఎల్లప్పుడూ నిర్వహించడానికి నియమించబడినవారు. అందువల్లనే యీ వర్కర్లు జీవితాలు యీ పనిలోనే పోతున్నాయి 25 30 35 సంవత్సరాలు పనిచేసి రిటైరయిన వారికి గూడా రావలసిన సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేయడంలేదు అందువల్ల యీ విభజనను వెంటనే తొలగించాలి

వృద్ధాప్య సౌకర్యాలు

తెలంగాణా ప్రాంతంలో రిటైరయిన కార్మికులకుకూడా పెన్షన్ సౌకర్యం ఉంది. దీనిని ఆంధ్ర ప్రాంతానికికూడా వర్తింపచెయ్యమని ఎపిటియుసి కోరినా ప్రభుత్వం యింకా ఎట్టి నిర్ణయ చేయలేదు

ప్రావిడెంటు ఫండు స్థానంలో బోనస్‌ఫండు అనేదానిని అమలుజరుపుతున్నారు ఆవిధంగా కాకుండా వర్కర్లు ప్రావిడెంటు ఫండు చట్ట ప్రకారం ప్రావిడెంటు ఫండు స్కీము ను అమలు పరచాలి

యీ రెండూ అమలు జరిపితేనే కార్మికులకి వృద్ధాప్యంలో రక్షణ యేర్పడుతుంది.

శెలవు సౌకర్యాలు

శ్రీ కార్మికులకు మెటర్నిటి శెలవు నేడు రెండు మాసాలు మాత్రమే యిస్తున్నారు దానిని పారిశ్రామిక కార్మికులవలె మూడు మాసాలకు పెంచాలి

అలాగే తదితర శెలవులు క్రిపిడెక్ శెలవు 1 నెల క్యాజువల్ శెలవు 15 రోజులు సిక్కు శెలవు. నిండు జీతంమీద యీ కార్మికులకు యివ్వవలసి యున్నది.

గృహ వసతి

ఈ కార్మికులకు సమస్త సదుపాయాలు వలెట్లు నీటి కుళాయిలు మరుగుదొడ్లు (గైరా) తో కూడిన యిండ్లను నిర్మించి అద్దె లేకుంటా యివ్వవలసి యున్నది. ఆ విధంగా గృహ సౌకర్యం కలిగించేవరకు యింటి అద్దె అలవెన్సు ప్రభుత్వ ఉద్యోగులకు యిస్తే పద్ధతిపై వీరికి కూడా యివ్వాలి

దుస్తులు

ఈ కార్మికులకు ప్రతి మునిసిపాలిటీ దుస్తులు సక్రమంగా యివ్వడ లేదు పుదుసులకు రెండు జతల కాకీ దుస్తులు శ్రీలకు 60 నెలకు చేసేత చీరెలు జాకెట్లు అందరికీ చెప్పులు ప్రత్యేక పనులు చేసేవారికి గ్లౌసులు యివ్వాలి

వైద్యం

మునిసిపల్ కార్మికులందరికీ ఉచిత వైద్య సౌకర్యం కలిగించాలి అ దుకుగాను వారు నివసించేప్రాంతంలో ప్రత్యేకంగా ఒక ఆసుపత్రి మెటర్నిటీ వెంటను ఏర్పాటు చేయించాలి వీటితోబాటు వీరి నిద్దరుకు ఆయా ప్రాంతాలలో త్రాగేనీరుకూడా యివ్వాలి చేయాలి

వర్కర్లలో దడుపుకున్నవారికి దడుపు కున్నవారి నిద్దరుకు మునిసిపాలిటీ ఇచ్చులో పై దడుపులకు పెక్కిషర్ కోర్సులకు పెళ్ళే అవకాశాలు కలించాలి ఈవిధంగా దడుపు కున్నవారికి మునిసిపాలిటీ ఉద్యోగాలలో ప్రవేశాన్ని యివ్వాలి అప్పుడే వారికి తగిన ప్రోత్సాహం లభిస్తుంది

కొన్ని మునిసిపాలిటీలలో సంవత్సరాల తరబడి పని చేస్తున్న వారిని కూడా బదిలీలుగా వుంచుతూ కాయుచేయడ లేదు ఇది చాలా అన్యాయం అ దువల్ల ఒక సంవత్సరం పిదప కుండా పనిచేసిన బదిలీ పని వారందరిని కాయ పరచాలి

నేడు మునిసిపాలిటీలలో పనిచేస్తున్నవారు యి కా అనేకచోట్ల పాతవద్దతులలోనే పని చేయాలని నిర్బంధింప బడుతున్నారు నేటి సమాజాభివృద్ధి దశలో అది అనాగరికమూ అనారోగ్యకరమూ అయి ఉన్నది ఉదాహరణకు పెంట మొక్కలలో వైట్ సాయిల్ ఎత్తడం నడుములపై పెట్టుకొని యీ బక్కెట్లు చేతులతో మోయడం వాటి తగు మూతలు కూడా లేక పోవడం వంటివి ఎన్నయినా చెప్పవచ్చును ఈ పరిస్థితులను కాసనం ద్వారా ప్రభుత్వం మార్పు చేయకపోతే కొన్ని సంవత్సరాలలో అవలు యీ పనులను చేయించడం సాధ్యం కాదనేది కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పని పద్ధతులు మార్చడానికి వెంటనే తగు ఏర్పాట్లు చేయాలి మునిసిపాలిటీలలో పారిశుద్ధ్యం విషయంలో సంకోచం లేకుండా ధనం అడ్డు పెట్టి అయినా యీ మార్పులు చేయించాలి అప్పుడే ప్రజలఆరోగ్యం తాపాడ బడుతుంది

ఎరొక ముఖ్య విషయమేమంటే మునిసిపల్ పట్టణాలా వాటి జనాభా విపరీతంగా పెరుగుతున్నాయి అయినా మునిసిపల్ అధికారులు పాతకాలంనాటి మునిసిపల్ కార్మికుల సంఖ్యతోనే పారిశుద్ధ్య పనులు చేయించాలని చూడడం పరమ మూర్ఖత్వం తప్ప వేరు కాదు అందువల్ల కాస్త్రీయ పద్ధతిపై లెక్కగట్టి నేటి పట్టణాల ప్రజల పెంపుదలనుబట్టి వెంటనే కార్మికుల సంఖ్య పెంచడానికి పూనుకొన వలసిన అవసరం వుంది.

అందువల్ల ప్రభుత్వం వెంటనే కదిలి మునిసిపల్ కార్మికుల సమస్యలపై మునిసిపల్ కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి, వాటిని పరిష్కరించాలని కోరుతున్నాను

శ్రీ ఎ యస్. రాజు ప్రథమ వర్ధంతి

అంతర్వేది మార్చి 12

అలమూరు బ్రిడ్జి ప్రమాదంలో చనిపోయిన శ్రీ ఎ యస్ రాజు మొదటి వర్ధంతి 1965 మార్చి 2 వ తేదీన వారి స్వగ్రామమైన తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా గుడిమెళ్ళంక గ్రామంలో శ్రీ అల్లూరి బాంగారు రాజుగారి అధ్యక్షతన జరిగింది తాలూకా కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కనుమూరి రంగరాజు శ్రీ ఎ యస్ రాజుగారి జీవిత విశేషాలు వివరించారు

రాజుగారు విద్యార్థి దశలోనే అతివాద రాజకీయాల వైపు ఆకర్షింపబడి కొంత కాలానికి కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరారు. తర్వాత ఇంజనీరింగు చదివి కొంతకాలం ఆనిస్టెంటు ఇంజనీరుగా పని చేశారు మరి కొంతకాలానికి ఇంజనీరు ఉద్యోగానికి రాజీనామాచేసి "నవయుగ కన్‌స్ట్రక్షన్ వర్క్సు" అనే కంట్రాక్టు సంస్థను స్థాపించి కంట్రాక్టరుగా పనిచేస్తూ అనేకమంది పేద యువకులకు ఉద్యోగాలు, వృత్తి చూపించి అదర్శప్రాయంగా మెలిగారు కమ్యూనిస్టుపార్టీ అంటే ఎనలేని విశ్వాసం ప్రేమ కమ్యూనిస్టు పద్యమంలో చీలిక వచ్చినప్పుడు చాలా విచారించేవారు

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్య నారాయణగారు శ్రీ ఇ దేవదానంగార్లు సభలో ఉపన్యసించారు

తరువాత శ్రీ ఆర్ రామారావుగారి యువకుడు రాజుగారితో తనకున్న పరిచయాన్ని వివరించారు అధ్యక్షుని తుది మలుకులతో సమావేశం ముగిసింది.

శ్రీ చెదల పండుదొర ఆకస్మిక మరణం

అడ్డతీగెల మార్చి 10

తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగెల మండలానికి చెందిన రాయివల్లి వాస్తవ్యులు శ్రీ చెదల పండుదొర నిన్న సాయంత్రం గుండెజబ్బుతో మరణించారు వీరు 61 64 లో రాయివలి రైతు సంఘ కార్యదర్శిగాను 68-84లో పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగాను ఉండూ గత పంచాయతీ ఎన్నికలలో పెద్దుకొడ వాడుకు మొదటగా పోటీచేసి ఈ మండలంలోని పెద్ద భూస్వాములు ఎన్ని అడ్డంకులు కలిగించినా ధైర్యంగా నిలబడి ఓటర్లకు ఎంతో ధైర్యాన్ని కలిగించి రెట్టింపు మెజారిటీతో మెంబరుగా గెలుపొందారు ఆయన నమ్మిన దానికోసం నిష్కల్మషంగా పోరాడినవారు వారి కుటుంబం అందరు కష్టజీవులు వారి తాత సూర కంగా రాయివల్లి ప్రాథమిక పాఠశాల మూసి వేయబడింది

మంచినీళ్ళైనా దొరకని కొమరవోలు హైస్కూలు

మంచినీటి బావి త్రవ్వించగలమని జిల్లా పరిషదధ్యక్షుని వాగ్దానం

కొమరవోలు మార్చి 8

5 వ తేదీన ఇక్కడ జరిగిన కొమరవోలు హైస్కూలు వార్షిక సమావేశంలో ఆ స్కూలు ఏర్పడిన 8 ఏళ్ళ అనంతరం కనీస సౌకర్యాలు పరికరాలు మరుగుదొడ్లు మంచినీళ్ళుకూడా లేవని తేలింది మంచినీటి బావి తవ్విస్తామనీ ఇతర విషయాలు పరిశీలిస్తామనీ జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ విజయభాస్కరరెడ్డి వాగ్దానం చేశారు

కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకా కొమరవోలు హైస్కూలు 8 వ వార్షికోత్సవం 5 వ తేదీన జరిగి ది రాత్రి 9 గంటలకు 1500 మందితో ఊరేగింపు జరిగింది హైస్కూలు ఆవరణలో బహిరంగసభ జరిగి ది శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డిగారు (గిద్దలూరు పంచాయతీ సమితి (పెసిడెంటు ఎల్లా పరిషద్ అధ్యక్షులను ఉపాధ్యక్షులను పంచాయతీసమితి ప్రెసిడెంట్లను తదితరు పెద్దలను పరిచయం చేశారు

సభకు జిల్లా పరిషద్ అధ్యక్షులు శ్రీ విజయభాస్కరరెడ్డిగారు అధ్యక్షత వహించారు

పాఠశాల వార్షిక నివేదికను శ్రీ యం రామయ్య (హైస్కూలు హెడ్మాస్టరు)గారు సమర్పించారు.

473 మంది విద్యార్థులుండి నప్పటికి 4 గదులు మాత్రమే యున్నందున చాలా ఇబ్బందిగా యున్నదని అలాగే 8 సంవత్సరములు క్రితం హైస్కూలు ఏర్పడి నప్పటికి తగిన పర్యవేక్షణలేక ఉపాధ్యాయులు విద్యార్థులు అనేక కష్టాలకు గురియగుచున్నారనియు విద్యార్థినులైన బాలికలకు మరుగు దొడ్డి సౌకర్యం కలిగించాలనియా మంచినీటి వసతి లేక ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నదున వెంటనే మంచి నీటి బావిని త్రవ్వించాలనియా ప్రస్తుత పాఠశాలను హయ్యర్ సెకండరీ పాఠశాలగా ఇంగ్లీషు మీడియం తో ఏర్పాటు చేయాలని కొమరవోలు పంచాయతీ ప్రెసిడెంటు ఆర్ వెంకట రమణయ్యగారు జిల్లా పరిషద్ అధ్యక్షులవారికి మెమోరాండం సమర్పించారు

శ్రీ డి పాండురంగారెడ్డి (యు యస్ పి) గారు శ్రీ పి కోటయ్య చౌదరి (ఎర్రగొండపాలెం పంచాయతీ సమితి ప్రెసిడెంటు) గారు శ్రీ తన్నీరి వెంగయ్య చౌదరి (బెస్తవారపేట పంచాయతీ సమితి ప్రెసిడెంటు) గార్లు ఉపన్యసించారు జిల్లాపరిషద్ చైర్మన్ గారు మాట్లాడుతూ మరుగుదొడ్డి సౌకర్యం కలిగించేందుకు ఆర్థికసహాయం అందించేందుకు తమ పరిషత్తు సిద్ధంగా వున్నదనియూ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్థికసహాయం అందించేందుకు తమ పరిషత్తు సిద్ధంగా వున్నదనియూ పాఠశాలను హయ్యర్ సెకండరీ పాఠశాలగా మార్చుటకు తమ పరిషత్తు సిద్ధంగా వున్నదనియూ తాగునీటి సమస్యను పరిష్కరించుటకు ఆర్థికసహాయం అందించుటకు తమ పరిషత్తు సిద్ధంగా వున్నదనియూ పాఠశాలను హయ్యర్ సెకండరీ పాఠశాలగా మార్చుటకు తమ పరిషత్తు సిద్ధంగా వున్నదనియూ తాగునీటి సమస్యను పరిష్కరించుటకు ఆర్థికసహాయం అందించ

కేరళలో పోటీపార్టీ ప్రభుత్వస్థాపనసమస్య

61 మంది శాసనసభ్యుల తోడ్పాటు తమకు కలదని శ్రీ నంబూద్రిపాద్

ఎర్నాకుళం మార్చి 14

కేరళలో వామపక్ష ప్రజాస్వామిక కార్యక్రమాన్ని అమలుజరుపగల్గిన కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని స్థాపించగలిన స్థితిలో తమ పార్టీ వున్నదని, ఆ అవకాశాన్ని తమ పార్టీకి కలుగజేయాలని పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇ ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ నేడిక్కడ వక్కాణించారు

తాము ఏర్పాటు చేసే ప్రభుత్వానికి కేరళ శాసన సభలోని 61 మంది సభ్యుల తోడ్పాటు అచ్చిరంగా లభించగలదని పోటీ కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు 40 మంది సోషలిస్టు పార్టీ సభ్యులు 13 గురు నాన్‌లీగ్ ఇండిపెండెంట్లు 4 గురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ముగ్గురు కర్షక కొలిలారీ పార్టీసభ్యులు ఒకరు తమ ప్రభుత్వాన్ని బలపర్చ గలరని ఆయన పేర్కొనడం చేశారు

తాము ప్రభుత్వాన్నేర్పరచినాడు ముస్లిం లీగ్ తమ ప్రభుత్వానికి తోడ్పాటు నిరాకరించడం అ తటేలిక కాదని ఎందుక టే కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని స్థాపించగలమని లీగ్ పీటర్లడగరాదు వెళ్ళిందని కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి లీగ్ ప్రయత్నిస్తే లీగ్ ప్రజలు సానుభూతిపరులు దానిని సహింపరని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

కేరళలోని ఏడుగు జిల్లాలలో పోటీ కమ్యూనిస్టుపార్టీ కమిటీలప్రతినిధులు శాసనసభకు ఎన్నికైన 11 మంది పోటీపార్టీ సభ్యులు హాజరైన సమావేశంలో చేసిన నిర్ణయాలను శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేకరులకు వివరిస్తూ పైవిధంగా పేర్కొన్నారు

ఆ సమావేశం నిన్నటితో ముగిసింది పోటీ కమ్యూనిస్టుపార్టీ శాసనసభా పార్టీ కార్యాలిక నాయకులుగా శ్రీ నంబూద్రిపాద్‌ను ఎన్నుకొన్నారు

తిరుగుబాటు కాంగ్రెసు ప్రభుత్వాన్ని పీర్చాటు చేయడం అన్న భావాన్ని తమ పార్టీ సమావేశం పృష్ఠంగా తిరస్కరించి దని దానికి కారణం డిటెన్యూల ఎత్తయంలో తిరుగుబాటు కాంగ్రెసు కేంద్ర ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తుండటమేనని శ్రీ న బూద్రిపాద్ అన్నారు.

ఇతర ప్రజాస్వామ్యాలను గురించి సమావేశంలో దర్చించామని అయితే అవేవీ అవరణ సాధ్యమైనవి కావని కొట్టివేశామని తెలుపుతూ పోటీ కమ్యూనిస్టుపార్టీ తరపున వెలువడిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

కేరళ శాసనసభకు ఎన్నికైన 29 మంది డిటెన్యూలను రాష్ట్ర కేంద్ర పోటీ పార్టీ నాయకులను తక్షణం బేషరతుగా విడుదల చేయాలని ఆ సమావేశం డిమాండ్ చేసింది

జైళ్ళలో డిటెన్యూలుగా వున్న పోటీపార్టీ శాసన సభ్యులను విడుదల చేసే సమస్యలేదని గవర్నరు తెలియ జేసినందున సోమవారం నాడు తిరువనంతపురంలో జరుపాలనుకొన్న పోటీపార్టీ శాసన సభ్యుల సమావేశాన్ని రద్దు చేశారు.

జైళ్ళలోని పోటీ పార్టీ నాయకులను శాసన సభ్యులను శ్రీ ఇ ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ కలుసుకొన్నందువల్ల ప్రస్తుత పరిస్థితులలో ప్రయోజనం లేనట్లు ఆ సమావేశం భావించింది.

శ్రీ నంబూద్రిపాద్ వెంటనే ఢిల్లీ వెళ్ళి రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రధాని శాస్త్రి హోమ్ మంత్రి నందాగార్లను కలుసుకోవాలని డిటెన్యూల విడుదలను సాధించడానికి న్యాయశాస్త్ర నిర్ణాగల అవకాశాలనుగురించి ప్రముఖ న్యాయవాదులతో సంప్రదించాలని ఆ సమావేశంలో నిర్ణయించారు

డిటెన్యూల విడుదలకోసం పోటీ కమ్యూనిస్టుపార్టీ దేశవ్యాపితమైన ఆందోళన ప్రారంభించాలనుకోరుతూ తీర్మానించారు

కేరళలో ఇతర ప్రతిపక్షాలతోకలిసి సంప్రదించి డిటెన్యూల విడుదలకై ఆందోళన సాగించే విషయం దర్చించడానికి అఖిల కేరళ పదస్సును ఏర్పాటు చేయాలనికూడా ఆ సమావేశంలో తీర్మానించారు

తిరుగుబాటు కాంగ్రెసు కనుక తన కమ్యూనిస్టు వ్యతిరేకతను వదులుకుంటే అప్పుడు వారినల్ల తమ వైపుకి పునరాలోచించుకోగల అవకాశం లేకపోలేదని శ్రీ నంబూద్రిపాద్ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు

సంయుక్త సోషలిస్టుపార్టీ ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని మీరు ఎందుకు బలపర్చరు? అని మరొక విలేకరి ప్రశ్నించగా అది ఆచరణ సాధ్యమైన సూచనకాదని ఆయన సమాధానమిచ్చారు

పరోక్ష పాలనకు కాంగ్రెస్ యత్నం

శ్రీ జ్యోతిబాసు విమర్శ

కొట్టాయం మార్చి 15

ఎన్నికలు పూర్తయ్యాయి రాష్ట్రంలో కాంగ్రెసేతర మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించటం దీటిన్యూల విడుదలకు ప్రజాఉద్యమాన్ని నడపటం ఇవి రెండే పార్టీముందున్న కర్తవ్యాలు" అని పోటీపార్టీ నాయకులు శ్రీ జ్యోతిబాస్ నేడిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు పరోక్షంగా కాంగ్రెస్ పాలనను నెలకొల్పడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు

"నిర్వంద విధానంద్వారా మాపార్టీని అణిచివేయటం సాధ్యంకాదు జనాలలో నూటికి 35 మందికి మాపార్టీప్రాతినిధ్యం వహిస్తున్నది" అని ఆయన అన్నారు

ప్రజలను వాళనం చేస్తేనే మా పార్టీని ఆయనింకా ఆణచ అన్నారు

ఈ కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఓడించడానికి కేళప్రజలు ఇంకా అనేక త్యాగాలకు సన్నద్ధం కావాలి ఆ పోరాటంలో మాపార్టీ ప్రజల తరపున నిలబడుతుంది కేరళలో మాపార్టీపొందిన విజయం వృథాకాదు. ప్రజాస్వామ్య స్థాపనకు జరిగే పోరాటానికిది నాంది

కేరళ ప్రజలు ప్రారంభించిన ఈ పోరాటం లో దేశంలోని మిగతా రాష్ట్రాలు, ప్రాంతాల ప్రజలు పాలొంటారు.

మొదటి మాపార్టీ నాయకత్వాన్ని ప్రభుత్వం డిటెయిన్ చేసి జైలులోపెట్టిన అలా జైలులో పెట్టినవారిలో 29 మందిని కేరళ ప్రజలు తమ ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు. ఇది కాంగ్రెసు ప్రభుత్వానికి, ముఖ్యంగా నందాకు సరియైన జవాబు

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకత్వాన్ని జైల్లో పెట్టి వారంతా దేశ ద్రోహులని చైనా ఏజంట్లని కాంగ్రెస్ మంత్రులు ఇచ్చం వచ్చినట్లు ప్రచారం చేసారు. ప్రజల తీర్పు తమ కనుగుణంగా వుంటుందని కాంగ్రెస్ మంత్రులు భ్రమించారు. కాని తద్విరుద్ధంగా జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కేరళలో ప్రధానపార్టీగా గెలుపొంది. సాధారణపద్ధతి ప్రకారం నంబూద్రిపాద్‌ను మంత్రి వర్గం ఏర్పరచమని గవర్నర్‌కోరాలి కాని 29 మంది శాసనసభ్యుల్ని విడుదలచేయడానికినిరాకరించటం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం పార్లమెంటరీ వ్యవస్థను నడ్డతులను నాశనం చేయడానికి పూనుకొన్నది

రాష్ట్రంలో గవర్నర్ పాలనను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నది. అంటే పరోక్షంగా కాంగ్రెస్ పాలనని కొనసాగించడానికి తయారవుతున్నది

అందువల్ల నేడు కేరళలో ఉత్పన్నమయిన సమస్య కేవలం కేరళ ప్రజలదేకాదు దేశంలోని ప్రజాస్వామిక శక్తులందరికీ సంబంధించిన విషయం అది. తమకున్న కొద్ది పాటి ప్రజాస్వామిక హక్కులన్నీ హరించుతుంటే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరు. కాంగ్రెసు పీడ విరగడకానిదే తమకు మంచి భవిష్యత్తు లేదని క్రమంగా తెలుసుకుంటారు

డిటెన్యూల విడుదల కోసం దేశవ్యాపిత ఆందోళన

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

కాలికట్ మార్చి 14

"నందా బెదిరింపులకు మేము అంకటోము శాంతియుతంగానూ నిర్మాణాత్మకంగానూ దేశమంతటా మా ఆందోళన సాగిస్తాం అని కేరళ పోటీపార్టీ కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో చెప్పారు తమ పార్టీకి చెందిన డిటెన్యూల విడుదల కోసం ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన సూచించారు

"శాసనసభకు మా పార్టీవారు అత్యధిక సంఖ్యలో ఎన్నికైనారు మా పార్టీకి 61 మంది సభ్యులు మద్దతు వుంది కాంగ్రెసేతర ప్రభుత్వం యేర్పాటు కుకృషి చేస్తామని పోటీపార్టీలు గ్రూపు చేసిన ముస్లిం లీగు సభ్యులు వదకొండుమంది కూడా మమ్ములను సమర్థిస్తారనే అనిపిస్తున్నాం" అని ఆయన అన్నారు.

సభకుముందు రోజే సమావేశంలో పెద్ద వూరేగింపు జరిగింది.

తాను 16 వ తేదీన రాష్ట్ర గవర్నరును కలుసుకొని ఆ మరుసటిరోజు ఢిల్లీ వెళ్తానని ఆయన పత్రికలవారికి చెప్పారు

గ్రామీణులకు అప్పులిచ్చే వ్యవసాయ బ్యాంకు ఏర్పాటు

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

లూధియానా మార్చి 14

గ్రామీణ ప్రజలకు అప్పులిచ్చే వ్యవసాయ బ్యాంకు ఏర్పాటుకు గల అవకాశాలను గురించి పరిశీలించ వలసిందిగా తాను పతిపాదించగలనని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ద్వితీయ వార్షికోత్సవాలలో ప్రసంగిస్తూ అన్నారు

వ్యవసాయ రంగంలో తూర్పు పాకిస్తాన్ చేసిన 'కోమిలా ప్రయోగాలు ప్రపంచ వ్యాప్తంగా అవకాశకరించాయని కనుక అ ప్రయోగాలను జరుపవలసిందిగా విశ్వ విద్యాలయ విపులులకు తాను సూచిస్తున్నానని ఆయనఅన్నారు వ్యవసాయ రంగంలో కొత్త మార్పులు తీస్తూ కొనివచ్చి అవకాశాలు కనిపించ కొన్ని దెవలప్‌మెంటు బ్లాకులలోనైనా అమలు జరుపవలసిందిగా తాను సూచిస్తానని ఆహారమంత్రి అన్నారు

వచ్చే సంవత్సరంలోపుగా విశ్వవిద్యాలయాలు పైలట్ పథకాలను అమలు జరుపగలవని తాను ఆశిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయమంత్రి చెప్పారు ఈ నూతన వ్యవసాయ పథకాలను చేపట్టేందుకు అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు విశ్వ విద్యాలయాలు కృషి చేసి, వ్యవసాయాభివృద్ధిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించ గలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు

ఉత్పత్తిదారులకు సరియైన ధర ముట్టచెప్పగలిగినప్పుడు వ్యవసాయోత్పత్తి అధికంగా జరుగగలదని మంత్రి అన్నారు ఈ సంవత్సరంనుండి ఉత్పత్తిదారులకు పక్రమమైన ధర ముట్టచెప్పేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

ఈ వార్షికోత్సవ సభకు పంజాబ్ గవర్నరు శ్రీ హనీఫ్ మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు

విదేశీ ప్రయివేట్ పెట్టుబడులపట్ల వాణిజ్య మండలి మోజు

న్యూఢిల్లీ మార్చి 14

విదేశీ ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించడానికి కళతా ప్రయత్నించాలని భారత వాణిజ్య మండలి శేషనంస్థ ఒకటి నేడు సూచించింది.

భారత వాణిజ్యమండలి తరపున స్థానిందన అర్థిక విజ్ఞానశాస్త్ర పరిశోధకసంస్థ ప్రత్యేకంగా సూచిస్తూ దానిని నమ్మించడానికి ఈ క్రింది కారణాలను పేర్కొన్నది

విదేశీ ప్రభుత్వాల నుండి భారతదేశ అర్థిక సహాయం స్వీకరించడంవల్ల ఖర్చు భారం పెరుగుతు దని ఇతరులు సుదూర దేశం స్వీకరించిన విదేశీ సహాయమే తలకు మించిన బరువుగా వుందని, అప్పులను తీర్చడం ఎలాగా అన్నది కీలకసమస్యగా తయారవుతున్నదని అందువల్ల ప్రజలపై పెట్టుబడులను ఆహ్వానించాలని అ సంస్థ సూచించింది.

హిందీవ్యతిరేక ఉద్యమం నిలుపుచలకు నిర్ణయం

మదురై మార్చి 14

తమిళనాడు విద్యార్థులు హిందీ వ్యతిరేక కార్యాచరణ సమితి హిందీ వ్యతిరేక ఆందోళనను తాత్కాలికంగా నిలుపుచేసింది.

ఈరోజు ఇక్కడ సమావేశమైన సమితి రేపటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరూ తమతమ స్థానములకు తిరిగి హాజరుకావలసిందిగా కోరుతూ తీర్మానించింది.

భాషా సమస్యపైన జరిగే ఊరేగింపులకు సభలకూ దూరంగా వుండవలసిందిగా సమితి విద్యార్థులను ఆదేశించింది

పైన పేర్కొనబడిన విద్యార్థులందరూ తల్లిదండ్రులూచేసిన అభ్యర్థనల మూలంగా ఆందోళన తాత్కాలికంగా నిలుపుచేయబడింది.

సుమారు 12వ మంది విద్యార్థి ప్రతినిధులు రాష్ట్రమంతటి నుండి సమావేశానికి హాజరయ్యారు

గుంతకల్‌లో రైల్వే హమాలీల సమ్మె

గుంతకల్ మార్చి 14

గుంతకల్ రైల్వేస్టేషన్‌లోని టి పి షెడ్‌లో పనిచేస్తున్న హమాలీలు నిన్నటినుండి సమ్మె ప్రారంభించారు

10 సంవత్సరాల నుండి రోజువారీ కూలి మీద టి పి హమాలీలు పనిచేస్తున్నారు పీజన్ వారీగా కార్మికులు కొంతమంది 6 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు రోజు వారీ కూలీలను భాయ వర్చానని టి పి హమాలీలు గత మూడు సంవత్సరాల నుండీ కేంద్ర కేరళాల సంఘం నిర్ణయించిన జీతాలను ఇవ్వాలని గత నాల్గుసంవత్సరాల నుండి పీజన్ వారీ కార్మికులు ఆందోళన సాగిస్తూ వున్నారు 1962 లో రైల్వే నిర్వహణాధికారుల టి పి హమాలీల మధ్య ఉద్యోగాలను భాయం చేసే విషయంలోనూ కేంద్ర వేతనాల సంఘం సిఫార్సు చేసిన వేతనాలను ఇచ్చే విషయంలో జరిగిన ఒప్పందాన్ని రైల్వే నిర్వాహణ సంస్థ ఉల్లంఘించింది

టి పి హమాలీలు మొత్తం 600 మంది సమ్మెలో పాల్గొన్నారు ఉద్యోగాలను భాయం చేయాలని కేంద్రవేతనాల సంఘ సిఫార్సులను అమలు జరపాలని నినాదాలు చేస్తూ విన్నా నేడూ కార్మికులు ఊరేగింపు జరిపారు

నాటక రచయిత శ్రీ గన్నిశెట్టికి సన్మానం

విజయవాడలో

విజయవాడ మార్చి 14

శ్రీ పెరిదుల్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నిన్నరాత్రి నాటక రచయిత శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావుకు సన్మానం జరిగింది.

సన్మాన సభకు శ్రీ తుమ్మల వెంకటనారాయణ అధ్యక్షత వహించారు

శ్రీ పట్నాల అప్పారావు కుమారి రమణగార్లు "దేశమును ప్రేమించుమన్నా" అనే గేయంపాడటంతో సభ ప్రారంభమైంది

క్షయ వ్యాధికోసం అనేక మాసాలు బాధపడుతూ గడిపి ఇటీవలనేంయదుకుమరణించిన శ్రీ గన్నిశెట్టిని పరిచయం చేస్తూ అధ్యక్షులు ప్రసంగించారు రచయితను అదుకొంటున్న సన్మాన సంఘంవారి కృషిని ప్రశంసించారు నాటక రచనలో రచయిత పరిణతను విశదీకరించారు శ్రీయుతులు రావూరి వెంకట సత్యనారాయణ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి పిళ్ళా వెంకటరత్న కవి, బొల్లిముంత శివరామకృష్ణ రచయిత ప్రజ్ఞా విశేషాలను కొనియాడారు. సభ జయప్రదం కావాలని అనేకమంది పంపిన సందేశాలను చదివి వినిపించారు

సన్మానసంఘం వారు రచయిత నాటకల్యాన్ని ఉగరించుకూ సన్మాన పత్రం సమర్పించారు దుందన పక్ష తాటాకులాలకోసు కాలవతోను సత్కరించారు. నూట పదహారు రూపాయలు సమర్పించారు మరికొందరు ప్రేక్షకులు అక్కడికక్కడ కొంత ధనాన్ని రచయితకు ఇచ్చారు

రచయిత తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియచేస్తూ రచనలో మమ్మందుకు ఇకా కొన్నత్యాన్ని సంపాదించడానికి కృషి చేస్తానన్నారు

సభానంతరం, నటరాజ ఎమిమ్యార్స్ అధ్యక్షులు (గుంటూరు) వారు కవీంద్రనాథ్ రాగూర్ కథానిక ననుసరించి రాంజీ" రచించిన కాబూలీవాలా" నాటికను సమర్థవంతంగా ప్రదర్శించారు

పి. యల్. 480 క్రింద విషమ పరతులు

అంతర్జాతీయ అభివృద్ధి మండలి సభలో నిరసన

వాషింగ్టన్ మార్చి 14

పి. యల్ 480 క్రింద ఇచ్చిన దేశాలకు అమెరికా ఆహార ధాన్యాల సప్లయికి విధించిన పరతులు మరీ కఠినంగా వున్నాయని అంతర్జాతీయ అభివృద్ధి సమితి 7 వ మహాసభలో ప్రసంగిస్తూ భారత ప్రతినిధి విరసించారు

భారత ప్రతినిధి ప్రసంగాన్ని చదువుతు ప్రతినిధులు బలపర్చారు.

ఆహారధాన్యాల రవాణా వగైరాల విషయంలో అమెరికా పెడుతున్న పరతులవల్ల అమెరికా అందజేసే సహాయం అమెరికాలో మిగులు సదారాలను విడుదల చేసుకోవడానికే పనికివస్తున్నదిగాని ఇచ్చిన దేశాల అభివృద్ధికి దోహదం చేయటం లేదని భారత ప్రతినిధి శ్రీ హోష్ అన్నారు

అమెరికా లాంటి దేశాలనుండి భారతదేశ ఆహార సదారాలను దిగుమతి చేసుకోవల్సిన అవసరం వున్నదనీ అమెరికా నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్న దేశ లో ఉత్పత్తి పెరుగుతున్నా జనాభా పెరుగుతున్న పౌష్టిక తలసరి లభించే ఆహారపదార్థాలు తగుకున్నాయిగాని పెరగడ లేదని అన్నారు

ఇచ్చిన దేశాల నుండి అభివృద్ధియైన దేశాలు దిగుమతి చేసుకొనే సరుకులపై సుంకాలను తగ్గించడంగానీ రద్దుచేయటంగానీ జరగాలని శ్రీ కె వి రావ్ అన్నారు ఈ సౌకర్యం లభించిన ఇచ్చిన దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధియైన దేశాలతో వాణిజ్య విషయంలో పరిహరగలేవని అన్నారు

విమానాలఇంజనీరింగ్‌పై పరిశీలక కమిటీ

రాజ్యసభలో నిత్యానంద కనుంగో వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 15

ఇంజనీరింగ్ విమానాలకు సంబంధించిన విషయాలను చూడడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయబడిందని విలేకరాయ ప్రశ్నకు సమాధానంగా పౌర విమానాల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో రాజ్యసభలో అన్నారు

పటాన్ కోటవద్ద జరిగిన విమాన ప్రమాదం తర్వాత తగిన గుణపాఠం" నేర్చుకున్నామని ఆయన అన్నారు.

కులాసాగా ఉన్న కృశ్చేవ్

మాస్కో మార్చి 14

స్థానిక ఎన్నికల సందర్భంలో ఓటు చేయడానికి వెళ్ళుతున్న సోవియట్ మాజీ ప్రధాని కృశ్చేవ్‌ను పాత్రికేయులు ఇక్కడ గుర్తించారు ఆయన ఆరోగ్యంగా హుషారుగా ఉన్నారు

కృశ్చేవ్ ప్రస్తుతం నివసిస్తున్న భవనం సమీపాన కొంతమంది ఆయన్ని చూసి హర్షధ్వానాలు చేశారు

మీరెలా ఉన్నారని ప్రశ్నించగా నేనిపుడు బాగానే ఉన్నాను అని జవాబిచ్చారు

బాహ్రీన్‌లో నూనె కార్మికుల సమ్మె

బాహ్రీన్ మార్చి 14

నూనె గనులకు ప్రసిద్ధిచెందిన బాహ్రీన్‌దీవిలోని నూనెశుద్ధి కర్మాగారంలో కార్మికులు సమ్మె చేస్తున్నారు

సమ్మెను భగ్నం చేయటానికి కొంతమంది పూనుకోగా దారిదరంగా కార్మికులు బండ్లను నెట్టినట్లు అధికారులు ప్రకటించారు

గత రాత్రి ఇక్కడ కోపోద్రిక్తులైన ప్రజలు 7 కార్లను తగులబెట్టినట్లు తెలుస్తున్నది

టైగర్ దీవిపై పెద్దఎత్తునబాంబులు

అమెరికా - దక్షిణ వియత్నామ్‌ల ఘాతుకం

సైగాన్ మార్చి 14

ఉత్తరవియత్నామ్‌కు చెందిన టైగర్ దీవిని అమెరికా జెట్ విమానాల అండతో 24 దక్షిణ వియత్నామ్ యుద్ధ మానాలు బాంబులు వేసి అక్కడి నౌకా స్థావరాన్ని పూర్తిగా ధ్వంసపరచం కావించినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు

ఈ దీవి వియత్నామ్ సరిహద్దుకు 26 మైళ్ళ దూరంలోవున్నది

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా, దక్షిణ వియత్నామ్ విమానాలు దాడి చేయడం ఇది ఐదోసారి

దక్షిణ వియత్నాం విమానాలు దాడిచేయడానికిముందు అమెరికన్ యుద్ధవిమానాలు ఆ దీవిపై అగ్నివర్షం కురిపించినవని అటు తరువాత దక్షిణ వియత్నాం విమానాలువెళ్ళి బాంబులు వేసినవని తెలుస్తున్నది

ఉత్తర వియత్నామ్‌లోని టైగర్ దీవిపై దాడిచేసిన అమెరికా, దక్షిణ వియత్నామ్ విమానాలలో ఒక దానిని కూల్చివేసినట్లు ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ నేడు తెలియజేసింది

విన్‌లిన్ ప్రాంతంలోని టైగర్‌దీవిపై జరిగిన దాడిలో శత్రు విమానాలు జట్లు జట్లుగా వచ్చి పాల్గొన్నవని ఆ సంస్థ తెలియ జేసింది

దక్షిణవియత్నా లోని ఒకవిమానస్థావరాన్ని రక్షించేటందుకు కొత్తగా వచ్చిన అమెరికా నౌకా సైనికులు నేడు తొలిసారిగా వియత్ కాంగ్ గెరిల్లా దెబ్బను చవిచూచారు వారిలో యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు

న్యూయార్క్ మేయర్ బరాస ప్రధాన కార్యదర్శికి స్వర్ణపతకం బహూకరించారు.

* * *

ఈ సంవత్సర మార్చినాటికి ఆదాయపు పన్ను బకాయిల మొత్తం రు 277 కోట్లు

ఉత్తర భారతంలో పలుచోట్ల భూకంపం

న్యూఢిల్లీ మార్చి 14

ఉత్తర భారతంలో నేటి రాత్రి 9-30 గంటల వేళ పలుచోట్ల భూకంపం సంభవించింది

ఉత్తర భారతదేశంలోని అనేకనగరాలలో భూమి కంపించినదని ఈ భూకంపన నాలుగు సెకనులుంచి నిమిషం వరకు వున్నదని ఇది కొన్నిచోట్ల స్వల్పంగాను మరికొన్ని చోట్ల తీవ్రంగా వున్నదని ఇక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి

ఢిల్లీకి 940 మైళ్ళదూరంలో హిందూకుష్ పర్వత ప్రాంతంలో నేటి రాత్రి 9 26 గంటలకు తీవ్రమైన భూ కంపం సంభవించినట్లు వాతావరణ పరిశోధన కేంద్రం వారు తెలుపుతున్నారు

ఉత్తర భారతదేశంలో జనవష్టం అస్తి నష్టం జరిగినట్లు ఇంతవరకు వార్తలు అందలేదు.

శ్రీనగర్‌లోనూ పఠాన్‌కోట్‌లోనూ ఒక నిముషానికి పైగానూ పంజాబ్ రాజధాని చండీఘర్‌లో 40 సెకన్లసేపు భూమి కంపించింది

జలంధర్ పాటియాలా నగరాలలో భూకంపన అతి స్వల్పంగా మాత్రమే సంభవించింది కర్నూలులో భవనాలకు స్వల్పనష్టం జరిగింది.

అమృతసర్‌లో అర నిముషం కేవలం రెండు దఫాలుగా యీ కంపన జరిగింది. ఇళ్ళ ద్వారాలూ కిటికీలు దబదబా కొట్టుకోవడంతో ప్రజలు భయ భ్రాంతితో వీధుల్లోకి వచ్చేశారు

పాకిస్తాన్‌లోని లాహోర్‌లో 100 సెకన్ల పాటు ఈ కంపన కొనసాగింది పెద్దగా ధ్వని కూడా విన్పించింది. భూమి కృంగిపోతున్నట్లు అనిపించింది

పాక్ రాజధాని రావల్పిండిలోనూ ఇంచుమించు ఇదే విధంగా జరిగింది. కొన్ని భవనాలలో గోడలు పగుళ్లువచ్చినవి జననష్టమేమీ జరగలేదు

జమ్మూలో

జమ్మూ పఠాన్‌కోట్ నగరాలలో కూడా భూకంప తీవ్రతనానే జరిగింది.

తాష్కెంట్ సమాచారం

ఈ భూ కంప కేంద్రం అఫగానిస్తాన్ భూభాగంలో వుందని తాష్కెంట్‌లోని భూగర్భ పరిశోధనా కేంద్రం ప్రకటించింది

అస్సాంపై పాకిస్తాన్ ఆరోపణ

షిల్లాంగ్ మార్చి 14

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో వున్న లాతితిల్లా - డుబారి ప్రాంతాలలో అస్సాంప్రభుత్వ యంత్రాలను రెచ్చగొట్టే దర్యాప్తులను చేస్తున్నదని చేసిన తూర్పు పాకిస్తాన్ ఆరోపణను అస్సాం ప్రభుత్వం తోసిపుచ్చింది

పాకిస్తాన్ ఆరోపణకు దురుద్దేశంతోకూడిన వదంతులకి మచ్చుతునకలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీ రోజు రాత్రి మాట్లాడుతూ అన్నారు

వియత్నామ్ ఘటనలపై త్వరలో తనిఖీ సంఘం

తుది నివేదిక లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 15

వియత్నాం రణరంగంలో ప్రమాదకర పరిణామాలను గురించి అక్కడి అంతర్జాతీయ తనిఖీసంఘం "సాధ్యమైనంత త్వరలో" జెనీవా సమావేశ సహాధ్యక్షులకు తమ తుది నివేదికను అందజేస్తుందని, విదేశాంగ శాఖ మంత్రి సరణ్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ఉత్తర వియత్నామ్ సముద్ర జలాల్లో త్రోలిన తరలు సమయంలో శ్రీ కాపూర్‌సింగ్ తెచ్చిన కాల్ ఎటన్షన్ నోటీసుకు జవాబిస్తూ తెలిపారు

వియత్నామ్ ఘటనలను గురించి జరిగిన కొన్ని ఏర్పాటుల విషయమై దర్యాప్తు జరిపిన తరువాత ఈ అంతర్జాతీయ తనిఖీ సంఘం తన తుది నివేదికను తయారుచేస్తుందని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు

జెనీవా సమావేశ సహాధ్యక్షులకు అంతర్జాతీయ తనిఖీ సంఘం ఫిబ్రవరి 13 న ఒక నివేదిక పంపిందనీ జెనీవా సమావేశ నిర్ణయాలను అమెరికా కొంతవరకు అతి కమి చి దని ఆ నివేదికలో భారత్ పోలాండు త్రిసభ్యులు పేర్కొన్నారని స్వరణ్‌సింగ్ తెలిపారు (మూడవ సభ్యుడయిన కెనడా ప్రతినిధి దీనితో భేదించారు) అదికాక త్వరలో పంపనున్న తుది వేదిక అదనపు నివేదికగా ఉంటుందని స్వరణ్‌సింగ్ అన్నారు

భారతదేశం మొదటినుండి వాస్తవ దృష్టితో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు

జెనీవా సమావేశ సహాధ్యక్షులకు ఫిబ్రవరి 13 న ప్రత్యేక నివేదిక పంపడంలో తనిఖీ సంఘం ఉద్దేశం వియత్నామ్‌లో జరిగిన అన్ని అందోళన కరమయిన ప్రకటనలను వారికి తెలియ జేయడం మాత్రమే అని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు

వియత్నాంసమస్యకు చెందిన వివిధ పక్షాలు వారుపెలువరించిన కొన్ని పత్రాలను పేర్కొంటూ అక్కడపేర్కొనినపరిస్థితి తీవ్రతదృష్ట్యాతాము ఆ పత్యేకనివేదికను సహాధ్యక్షుల దృష్టికి తెస్తున్నామని కూడా ఆ దూరో తెలిపారని ఆయన వెల్లడిచేశారు ఆ ప్రత్యేక నివేదిక పోలెండు భారత ప్రతినిధుల మెజారిటీ ఓటుతో ఆమోద పొందిందన్నారు

అరంగంలో ఉద్రిక్తతను తగ్గించేందుకు అందుకు సంబంధించిన వారందరికీ విజ్ఞప్తిని చేయవలసిందిగా ఆ ప్రత్యేక నివేదికలో కోరారని కూడా తెలిపారు.

ఆఫ్రికన్ దేశాల సమావేశం

సుక్రుమా గైరుహాజరు

డొమాకో-మారి- మార్చి 14

గినియా రాజధాని కోనక్రీలో ఆఫ్రికన్ దేశాల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఘనా అధ్యక్షులు సుక్రుమా బయలుదేరి ఇక్కడకు చేరుకొన్నారు

కాని అల్జీరియా అధ్యక్షులు బెన్‌బెల్లా మాలీ అధ్యక్షులు మోడిబోకీయిటాలతో సంధానాలను జరిపిన తరువాత తమకు తిరిగి వెళ్ళిపోయారు

వియత్నామ్‌ను ఆదుకోండి"

సోషలిస్టు దేశాలకు కాస్ట్రో విజ్ఞప్తి

మియామి మార్చి 14

సామ్రాజ్య వాదుల బారినుంచి ఉత్తర వియత్నామ్‌ను ఆదుకోవాలని క్యూబా ప్రధాని కాస్ట్రో సోషలిస్టు దేశాలన్నింటికి నేడు విజ్ఞప్తి చేశారు

చైనా - సోవియట్ దేశాల మధ్య వీరిక వల్ల సామ్యవాదులు వియత్నాంలో తోక్కం కల్పించుకోగలుగుతున్నారని ఆయన అన్నారు.

ఆయన హవానా యూనివర్శిటీ పట్టలో చేసిన ప్రసంగాన్ని క్యూబా రేడియో ప్రసారం చేసింది

సోషలిస్టు దేశాలు ఎట్టి త్యాగాలకైనా వెనుదీయక వియత్నామ్‌కు అన్నివిధాల సహాయం చేయడానికి ముందుకు రావాలని ఆ యన విజ్ఞప్తి చేశారు

"వాడు (సామ్రాజ్యవాదులు) కాగితపు పులులా శేక ఇనవసరుకా అని వాదోపవాదాలలో కాలం గడపవలసిన తరుణంకాదిది శోషలిస్టు ప్రపంచంలోని ఈ విధాతరచయిన వీరికవల్ల శత్రువు లాభపడు తున్నారు

"ఈవీరికవల్ల మేము-చిన్న దేశం వాళ్ళం-నష్టపడుతున్నాము ఒకప్పుడు మా భూభాగంపై అణ్వాయుధాలు ఉన్న కారణంగా అణుయ

వయ్యూరులో అగ్నిప్రమాదం

వుయ్యూరు మార్చి 10

ఈరోజు సాయంత్రం 4 గంటలకు వుయ్యూరు సుగర్ ఫ్యాక్టరీకి దగ్గరలో వున్న హారిగుడి వెలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని 200 యిండ్లు పరకురామ్మపేట అయాయి ముఖ్యంగా ఫ్యాక్టరీమీద ఆధారపడి జీవించే కూలీలు కంపెనీ కార్మికులు యితర చేతి వృత్తులమీద జీవించేవారు యీ ప్రమాదమునకు గురిఅయ్యారు. సుమారు 50 వేల రూపాయల నష్టం జరిగింది ఫైర్ ఇంజన్లు ప్రజల మంటల నార్పుటకు తీవ్రంగా కృషిచేశారు.

చీపురుపల్లి

చీపురుపల్లి తాలూకా వెకంటరీ పాఠశాల ఉపాధ్యాయుల సభ ఈ రోజున చీపురుపల్లి జడ్ పి హైస్కూలులో విశాఖ జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి అయిన శ్రీజి వి. రమణయ్య అధ్యక్షత క్రింద ఫిబ్రవరి 28 న జరిగినది

చీపురుపల్లి హైస్కూలు హెడ్మాష్టరు గారైన శ్రీ జి చిరంజీవిరావు బి ఏ బి యిడి గారు అతిథులకు స్వాగతమిచ్చారు

శ్రీకాకుళం జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ యు ఎన్ దాస్ ఎం ఏ, బి యిడి ఉపన్యసించారు.

జిల్లా వెలెకమ కమిటీ రెండేళ్ళనుండి పునర్నిర్మాణముగావాడకుండుట వలన అర్హతలుగల వందలాది ఎలిమెంటరీ వెకంటరీ ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరం చివర తొలగింపబడే ప్రమాదమున్నదన్నారు.

డాక్టర్ గా ఉండండి

పోస్టల్ ట్యూషన్ ద్వారా ఇంటి దగర కూర్చుని హోమియోపతిలో ఉన్నతమైన మూడు డిగ్రీలను పొందండి. ప్రభుత్వం గుర్తించిన సంస్థనుండి M D H M Sc. (హోమియో) Gold Medalist డిగ్రీలను పొందిన దక్షుల పేరు ప్రఖ్యాతులను పొందండి ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College (VAV) P B 89 Jullundur City

హైస్కూలు భవనానికి ఉపాధ్యాయులనుండి బలవంతపు చందాలు

అంతర్వేదిపాలెం మార్చి 12

కూడుగోదావరిజిల్లా రాజోలు తాలూకా రామేశ్వరం గ్రామంలోనున్న పరిషత్ హైస్కూలుకు సహాయార్థం ఈ మధ్య మరికి పురంలో "శ్రీ అల్లూరి సీతారామరాజు" అను నాటకం ప్రదర్శింపబడిన సంగతి విశాలాంధ్ర పాఠకులకు తెలుసును ఈ నాటకం ఆడించు టలో రాజోలు సమితి ఉద్యోగులు సమితి ఉపాధ్యాయులు, సమితి మెంబర్లు కొంతమంది రాజోలు సమితిలో నున్న 400 మంది ఉపాధ్యాయులచే నిర్బంధంగా రూ 3 0 0 టిక్కెట్టు బలవంతంగా ప్రతి మెంబరు క్లాములోను కొనిపించారు. ఈబలవ తంగాచేయి చినవిధానాన్ని రామరాజాలంక విశ్వేశ్వరాయపురం గ్రామాలలోని ఉపాధ్యాయులు కొంతమంది వ్యతిరేకించినా అధికారులు ఆలకించలేదు

అసలే అధిక దరలలో బడుపు సంసారాలతో కాలం వెళ్లబుచ్చుతున్న ప్రాథమికోపాధ్యాయులు ఈ నిరంకుశ విధానాన్ని ఏవగించుకొంటున్నారు

చేపలకోసం జాలర్ల నుబెదిరింపు

ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టరుపై అధికారులకు విజ్ఞప్తి

నర్సీపట్నం మార్చి 9

చేపల వర్తకులు తనకూ సిబ్బందికీ శత్రువుగా చేపలను యివ్వటంలేని కారణంగా వారిని దాడులలో కాని చేపల గంపలతోసహా అరెస్టుచేసి తీసుకొని వెళ్లనని కేసులుపెట్టానని శ్రీ నర్సీపట్టణం ప్రొహిబిషన్ పోలీసు ఇన్‌స్పెక్టరు తమను బెదిరిస్తున్నాడని నర్సీపట్నం చేపల వర్తకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారికి మద్యపానపేద జాతిమాత్యులు శ్రీ ఎం ఆర్ అప్పారావుగారికి విశాఖపట్నం జిల్లా ప్రొహిబిషను ఆఫీసరుగారికి వెంటనే ముఖ్య సంపారు.

కువైట్ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి

లిమోపాల్డ్‌విల్లే మార్చి 14

కాంగో లిమోపాల్డ్ ప్రభుత్వం (షోంబే) కువైట్ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది ప్రజల విస్వాసంమీద యీ పద్ధతిని ప్రవేశపెట్టినట్లు వార్తలద్వారా తెలుస్తున్నది.

హైద్రాబాద్ బ్రాంచి ఆర్ టి.సి.ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

హైద్రాబాద్, మార్చి 18

హైద్రాబాద్‌నగర బ్రాంచి ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం 13 14 తేదీలలో ప్రతాప్‌గిర్జీ కోటీవద్ద జరిగింది.

యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దూం మొహియుద్దీన్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు

కరువుభత్య తదితర దీర్ఘకాలికసమస్యల పరిష్కారం కోసం గత సంవత్సరం అంతా యూనియన్ నాయకత్వాన ఆర్ టి సి ఉద్యోగులు పోరాటాలు జరిపారని సర్వసభ్య సమావేశంలో వ్రసంగిస్తూ మక్దూం అన్నారు

కరువు భత్యం పెంపుల తదితర కొన్ని కోర్కెలను సాధించకలామని అన్నారు జనాపెంచిన కరువు భత్యం పెరిగిన ధరలకు సమానంగా లేదని అన్నారు

ఉద్యోగుల వేతనాల పునర్వ్యవస్థీకరణకూ. ఇంకా మిగిలిన కోర్కెల సాధనకు యూనియన్ నాయకత్వాన సంఘటితంగా పోరాటానికి తయారు కావాలని ఆయన ఎలుపు యిచ్చారు

బ్రాంచి యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వి వెంకటేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశం ఈ దిగువవారిని అపీసు బేరర్లుగా ఎన్నుకున్నది

ఉపాధ్యక్షులు: శ్రీ వి వెంకటేశ్వరరావు కార్యదర్శి: శ్రీ వి. రామక్రష్ణ సహాయ కార్యదర్శులు: 1 శ్రీ ఆర్ యన్ సుందరం 2 శ్రీ ఎ గురవయ్య 3 శ్రీ యన్ రహమాన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు: 1 శ్రీవి రామస్వామి 2 శ్రీ యన్ వి నరసింహం 3 శ్రీ డి. అలీఖాన్ కోశాధికారి: శ్రీ ఆర్ సారథి.

జూన్ నుండి మంజీరా నీటి సప్లయి ప్రారంభం

హైద్రాబాద్ మార్చి 18

వచ్చే జూన్ మొదటివారంనుండి మంజీరా నది పథకం క్రింద రోజుకు 2కోట్ల గ్యాలన్ల నీరు సరఫరా కావటం ప్రారంభం అవుతుందని తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కార్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఆర్ వి రావు మొన్న పత్రికల వారితో చెప్పారు.

ఈ పథకానికి రూ 5 కోట్లు ఖర్చు అవుతుంది.

మొదటి దశ రూ 236 లక్షల ఖర్చుతో పూర్తవుతుందని ఫలితంగా పెరుగుతున్న శ్రీక్రామికా వసరాలు దాలావరకు తీరుతాయని తన్నారు

కొంతమంది పత్రికా విలేకరులు ఇంజనీర్లు మంజీరా రిజర్వాయర్ హెడ్‌వర్క్సు తదితర కేంద్రాలను చూచి వచ్చారు

3 వేలమంది కార్మికులు రేయింబవళ్ళు పనిచేస్తున్నారు 35 మైళ్ళ పొడవున పైప్‌లైన్ పూర్తయ్యింది

ఈ ప్రాజెక్టు జలాధార ప్రాంతం 6 470 చ॥ మైళ్ళు వుంటుంది

ఈ ప్రాజెక్టు మూలంగా రెండు గ్రామాలను మరోచోటికి తరలించవలసి వచ్చింది

స్టోరేజ్ నీరు మూసివేస్తే 10 రోజుల్లో బ్యారేజీ నిండుతుంది మిగతా పి టి పి నిజాం సాగర్ బ్యారేజీకి వదులుతారు

జూన్ నుండి సప్లయి అయ్యే 2 కోట్ల గ్యాలన్ల నీటిలో రామచంద్రపురం భారీవిద్యుత్ పరిశ్రమల ఫ్యాక్టరీకి కొత్తవల్లి దుల ఫ్యాక్టరీకి. సనత్‌నగర్ ప్రాంతాని పరిశ్రమలకు సప్లయి అవుతాయి

ఎద్దెనిమిదేళ్ళుగా మూలబడివున్న యంత్రం

అహమ్మదాబాద్ మార్చి 13

బరోడాలోని ప్రభుత్వ ఆస్పత్రికోసం 2 లక్షల రూపాయలతో 18ఏళ్ళక్రితంకొన్న బట్టలుతుకుయంత్రం ఆఫీసుల అంచెదే దర్బారులో తుక్కుని నేటి వరకు వుపయోగంలోకి రాకుండావుంది

ఆ యంత్రాన్ని పెట్టడానికి 95 వేల ఖర్చుతో నిర్మించిన బిల్డింగు దళకూడా అదే

వెనుకటి బరోడాసంస్థానం వారు 1947లో ఆ యంత్రాన్ని కొన్నారని 1964 గుజరాత్ ఎలెక్ అకౌంట్స్ కమిటీ రిపోర్టు తెలుపుతూంది

ఆ యంత్రాన్ని నెలకొల్పేలోపున బరోడా సంస్థానం రద్దయిపోయింది బొంబాయిద్విభాషా రాష్ట్రంలో కలిపివేయ బడింది మరో అయిదేళ్ళకు బొంబాయి ప్రభుత్వం ఆ యంత్రాన్ని వాడ చేటందుకు తవనం నిర్మించదలచింది

బిల్డింగు 56 లో పూర్తయింది అయితే ఆ యంత్రాన్ని అమ్మి 10 ఏళ్ళు అయిపోయిందిగనక దానిని అమర్చడం పని తమదికాదు అన్నాడు అమ్మినవాడు

కొత్త గుజరాత్ ప్రభుత్వం 1960 లో ఏర్పడింది ఈ సమస్య ఆ ప్రభుత్వం చేతికి వెళ్ళింది వాళ్ళకింకా ఆలోచన తెగలేదు

ఇన్ని ఏళ్ళ తర్వాత చూస్తే ఆ యంత్రభాగాలు కొన్నిలేవు కొన్నిటికి మర్మతులు చెయ్యాలని తేలింది.

భారత-పాక్ సరిహద్దులో కాల్పులు

కలకత్తా మార్చి 14

మెకలీగంజ్ పోలీసు స్టేషన్‌కు సంబంధించిన గోబాడ్ గ్రామం వద్ద భారత-పాకిస్తాన్ రిఖద్దు గస్తీ దళాలమధ్య కాల్పుల వలితంగా ఇరువు చనిపోయారు మరి కొంత మందికి గాయాలు తగిలాయి

మున్సిపాలిటీ ఎన్నికలు

[1 వ పేజీ తరువాయి]

స్పెషలు ఆఫీసర్లను నియమించడం జరిగింది ఏకీకరించిన చట్టం త్వరలోనే అమలులోకి రాబోతుందని అనిస్తున్నందువల్ల ఈ కొన్నిళ్ళ గడువును మూడు మాసాలకు మించి పొడిగించడానికి ప్రభుత్వానికి అధికారం వుంటే ధంగా ఇప్పటి చట్టాన్ని సవరించటం సముదతంగాదని తలచబడింది అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో ఎన్నికలు జరగవలసి వున్న ము నసిబు కమిటీల గడువును అప్పుడప్పుడు పొడిగిస్తూ వచ్చాము అయితే యీ విధంగా పొడించినకాలం 1958 ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) జిల్లా మునిసిపాలిటీల చట్టం ప్రకారం ఒక సంవత్సరం మించటానికి లేదు ఏకీకరించిన చట్టం అమలులోకి వచ్చిన వెంటనే ఇప్పుడున్న మునిసిపాలిటీలను కొత్తగా ఏర్పాటుఅయి మునిసిపాలిటీలను వార్డుల విభజనకు సంబంధించిన ప్రతిపాదనలను ఆయా మునిసిపాలిటీలనుంచి రప్పించి కొత్త చట్టం నిబంధనల క్రింద ఎన్నికలు జరుపుతాము వార్డుల విభజన విషయంలో ఆయా మునిసిపాలిటీలలోని ప్రజల అభిప్రాయాలను కూడా దృష్టిలో ఉంచుకునేటట్లు చేయడంకోసం వార్డుల విభజన ప్రతిపాదనలను రూపొందించడంలో ప్రజలు ఆఫీసరుకుసహకరించే నిమిత్తం ప్రతి మునిసిపాలిటీలోను కొద్ది మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేసే నవనవ్య గురించి పరిశీలింప బడుతున్నది

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు గ్రాంట్లు

హైదరాబాదు నగరం అన్ని వైపులా అభివృద్ధిచెందుతూ పురోగమించే కార్పొరేషన్ నిర్వహించవలసిన బాధ్యతలు ఎన్నో రెట్లు పెరిగినసంగతి గౌరవ సభ్యులందరకు తెలిసినదే వివిధ కార్యాలకోసం కార్పొరేషనుకు గ్రాంట్లు ఇవ్వబడుతున్నాయి అభివృద్ధి చెందిన ప్రాంతాలలోను, క్రొత్తగా ఏర్పడిన ప్రాంతాలలోను సౌకర్యాలను కల్పించడానికి వీలుగా సం 1965 66 లో రూ 10 00 లక్షలగ్రాంటుకు అవకాశంకల్పించబడింది అదేవిధంగా హైద్రాబాద్ నీకింద్రాబాదుజంట నగరాలలో రాకపోకల సౌకర్యాలను మెరుగుపరచేందుకుగాను కార్పొరేషన్ కు రు 10 000 లు గ్రాంటు ఇవ్వబడుతున్నది ఉద్యోగుల జీతాలస్కేళ్ళను పెంచినందువల్లనూ కరువుభత్యాన్ని జీతంలోకలిపివేయడంవల్లనూ అయ్యే అదనపు ఖర్చును భరించడంకోసం కార్పొరేషన్ కు రు. 5 లక్షల మొత్తం కూడా లభిస్తుంది ఇంతేకాకుండా వెనుకటి హైద్రాబాద్ ప్రభుత్వంలో ఉద్యోగుల జీతాలకు సర్వీసు విషయాలకు సంబంధించిన సంఘంవారుచేసిన సిఫారసులను అమలు పరచడంలో అయ్యే అదనపు ఖర్చును భరించడంకోసం కార్పొరేషనుకు గ్రాంటుగా 1965-66 బడ్జెటులో రూ 3 లక్షల కేటాయింపబడింది తెలంగాణా ప్రాంతంలోని మునిసిపాలిటీలకు గ్రాంట్లు మంజూరు చేయడ కోసం బడ్జెటులో చేసిన కేటాయింపు రూ 50 000 లు

ఉద్యోగుల జీతాలు

రూ 250 లు అంతకు తక్కువ స్కేలుగల స్థానిక సంస్థల ఉద్యోగుల జీతభత్యాలను పెంచే విషయంలో వేతనాల సంఘం చేసిన సిఫార్సులను అమలుజరపాలని మునిసిపాలిటీలను కోరడ జరిగింది. మునిసిపాలిటీలు తమ నిధులను దీ ఇందుకయ్యే అదనపు ఖర్చును భరించి సవరించిన జీతాల స్కేళ్ళను అమలుపరచ గలిగే స్థితిలో లేనందువల్ల ఆయా మునిసిపాలిటీలు తమ ఉద్యోగులకు సవరించిన జీతభత్యాలను చెల్లించేందుకు అయ్యే ఖర్చులో ప్రభుత్వం సగభాగాన్ని భరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది తదనుగుణంగా మునిసిపాలిటీలు సవరించిన జీతభత్యాలను చెల్లించడానికయ్యే ఖర్చులో సగభాగ క్రింద బడ్జెటులో రు 14 00 లక్షల మొత్తం కేటాయించబడింది

ప్రజారోగ్య సిబ్బందికూడా ఆ యా మున్సిపాలిటీలు రెగ్యులర్ సిబ్బంది లోని భాగంగా పరిగణించడానికి ప్రభుత్వం నిర్ణయించింది మునిసిపాలిటీలలోని ప్రజారోగ్య సిబ్బందికావి యితర సిబ్బందిని కూడా ఇదే విధంగా పరిగణించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

స్థానిక పరిపాలన సర్వీసు

మునిసిపాలిటీలలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ నిబంధనలు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో వేర్వేరుగా వున్నాయి తెలంగాణాలోని సిబ్బంది సర్వీసును ప్రభుత్వ సర్వీసుగా పరిగణిస్తూ వారి జీతాలను ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించడం జరుగు తున్నది కాని ఆంధ్ర ప్రాంతంలో ఇందుకు భిన్నంగావున్నది తెలంగాణా ప్రాంతంలో స్థానిక పరిపాలన సర్వీసు అన్నది ఏర్పాటై వుంది ఆ సర్వీసుకు చెందిన ఉద్యోగులకు జీతాలుమొదలైనవి చెల్లించడంలోనూ స్థానిక పరిపాలన నిధికూడ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది

కార్పొరేషను నగర మునిసిపాలిటీలు తమ పరిధి ఆదాయాలలోనుంచి 1వ్వ శాతం చొప్పున యీ నిధికి చెల్లిస్తూవుండేవి అయితే వాస్తవంగా అయిన ఖర్చు మేరకు మాత్రమే వసూలుచేయడం సబబుగాను సముచితముగాను వుంటుందని విన్నవించుకున్నందువల్ల 1963-64 నుంచి మునిసిపల్ కమిటీల విధానాలను ఈ నిబంధికయ్యే పాలుసరి వ్యయం మేరకే పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్పొరేషనులోను మునిసిపాలిటీలలోను పని చేస్తున్న మునిసిపలు ఇంజనీర్లు తదితర అధికార్లకు జీతాలు చెల్లి చడంకోసం బడ్జెటులో రూ 65 000 మొత్తం కేటాయించబడింది

కార్పొరేషనులో పనిచేస్తున్న స్థానిక పరిపాలన సర్వీసు ఉద్యోగుల జీతాలకోసం బడ్జెటులో రూ 7 42 300 కేటాయింపు జరిగింది. అదే విధంగా కానిటరీ ఇన్‌స్పెక్టర్లు మొదలైన వారి జీతాలకు కూడా కేటాయింపు చేయబడింది.

మునిసిపల్ కౌన్సిళ్ళకు ఇతర ఋణాలు గ్రాంట్లు:

మునిసిపాలిటీలకిచ్చే సహాయం పై మొత్తాలకు మాత్రమే పరిమితమై ఉండలేదు పేదసాదల దైనందిన జీవిత సహకారాలు అమలుపరచడానికి స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలు నిర్మాణానికి మార్కెట్లు వర్తకాలు తదితర లాభదాయక మలుపట్టే నిర్మాణాలకు రోడ్లు అభివృద్ధి చేయడానికి మురికివాడల నిర్మూలన పథకం వగైరా అమలుపరచడానికి కూడా ఋణాలు మంజూరు చేయబడుతున్నాయి

రెండవ మూడవ ప్రణాళికల్లో గుంటూరు విజయవాడమున్సిపాలిటీలుచేపట్టినమురికివాడల నిర్మూలన పథకాలు 1964లో పూర్తి చేయడం జరిగింది విశాఖపట్నంలో మునిసిపాలిటీ ఇప్పటవరకే కొన్ని ఇళ్లు కట్టింది అక్కడ ఈ పథకం 31-3-1965 కు ముందే పూర్తి అవుతుందని ఆశించబడుతున్నది తెనాలి మున్సిపాలిటీ రెండు పథకాలను ప్రారంభించింది అవికూడా మూడవ ప్రణాళిక ఆఖరు అయ్యేలోగా పూర్తి అవుతాయి అదేవిధంగా ఏలూరు చీరాల మునిసిపాలిటీలు ఇలాంటి ఒక్కొక్క పథకాన్ని చేపట్టాయి ఈ మున్సిపాలిటీలు వీటిని మూడవ ప్రణాళిక ఆఖరుకు పూర్తిచేస్తాయి తెలంగాణా ప్రాంతంలో ఇలాంటి పథకాలేవీ మంజూరుకాలేదు వరంగల్ నిజామాబాద్ బోధన మున్సిపాలిటీలో ఇటువంటి పథకాలను అమలుపరచడానికి తగు తర్యలు తీసుకో బడుతున్నాయి.

టౌను ప్లానింగు

నగరాలు పట్టణాలు గ్రామాలు క్రమపద్ధతిలో పెరిగి విస్తరిల్లడానికి తగు ప్లానింగు ఎంతో అవసరం పట్టణాలు గ్రామాల నిర్మాణాలకు సంబంధించిన ఏకీకృత బిల్లును లాకమీషను తయారుచేసింది. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది ఈ బిల్లు నిబంధనల ప్రకారం మున్సిపాలిటీలు ప్రస్తుతం "మాస్టరు ప్లానులు" అని వ్యవహరించబడుతూవున్న సవివరటౌను ప్లానింగు పథకాలను పాధారణ టౌను ప్లానింగు పథకాలను తప్పనిసరిగా తయారుచేయవలసి వుంటుంది మంజూరు అయిన సవివర టౌనుప్లానింగు పథకాలు ఇప్పుడు దాదాపు 45 వున్నాయి ఇవి వివిధ దశలలో అమలు జరుగుతున్నాయి ఇంకా 158 సవివర టౌను ప్లానింగు పథకాలను రాష్ట్రంలో కొన్ని మునిసిపాలిటీలు తయారుచేస్తున్నాయి ఒక లక్షకు పైబడి జనాభా వున్న నగరాలు రాష్ట్రంలో పది వున్నాయి అందులో గుంటూరు విజయవాడ విశాఖపట్నాలు మూడు టికీ హైదరాబాదు నీకింద్రాబాదు జంటనగరాలకు మాస్టరుప్లానులు తయారుచేయడం ప్రారంభమయింది పట్టణాలలో రద్దీని తగించడానికి, నగర వాటికలను ఏర్పాటుచేయడానికి పరిశ్రమలను మరోకచోటికి తరలించడానికి రింగు రోడ్లు వగైరా చేయడానికి అనేక సూచనలు చేయబడ్డాయి అవి అయా మునిసిపాలిటీల పరిశీలనలో వున్నాయి ప్రాంతీయ ప్లానులను తయారుచేయడానికి సంబంధించిన రెండు ప్రాంతీయయూనిట్లను ప్రభుత్వం 1964 అక్టోబరు పునరుద్ధరించింది. అందులో ఒకటి హైదరాబాదు నగరం చుట్టు పక్కల ప్రాంతానికి మరొకటి విశాఖపట్నం, విజయవాడ గుంటూరు చుట్టుప్రక్కలుండే ప్రాంతాలకు ఉద్దేశించబడాయి ఈ యూనిట్లు ప్రాథమిక పరిశీలనను ఇదివరకే ప్రారంభించాయి తెలంగాణా ప్రాంతంలో 18 పట్టణాలకు మాస్టరు ప్లానులు తయారుచేయడానికి ఒక కార్యక్రమం కూడా రూపొందించబడింది.

టౌన్ ప్లానింగ్‌శాఖ గ్రామీణ గృహవసతి పథకాన్ని అమలుపరచడంకోసం 440 గ్రామాలను ఎన్నిక చేసింది వాటిలో 404 గ్రామాలకు మాస్టరు ప్లానులను కూడ తయారుచేసింది. ఎంపిక చేయబడ్డ గ్రామాలలో గ్రామస్థులు ఇళ్లు కట్టుకోడానికి తిరిగి కట్టుకోడానికి వాటికి అభివృద్ధి పనులు చేసుకోడానికిగాను వారికి సందడంకోసం ఈ పథకం క్రింద సంవాయతీ సమితులకు బుణాలివ్వబడుతున్నాయి ఇంతేకాదు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇళ్ళస్థలాలు కేటాయించడానికి గ్రామాలలో వీధులు ముదుగు కాలువలుఏర్పరచడానికిగ్రాంట్లుఇవ్వబడుతున్నాయి ఈ పథకం క్రింద సాధించిన అభివృద్ధి ఎంతో తృప్తికరంగా వుంది. గ్రామాలలో సుమారు 2 500 ఇళ్లు నిర్మించబడ్డాయి మరో 2 500 ఇళ్ళు నిర్మించబడుతూ ఉన్నాయి భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇళ్ళ స్థలాలను కేటాయించడానికి భారత ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాన్ని అమలు పరచే రాష్ట్రాలలో మనదే మొదటిది అనిపిస్తున్నది

అయితే యీ పథకం క్రింద నిధులు పరిమితంగా వుండడంవల్ల దీని ప్రభావం గ్రామాలలో అంతగా కనిపించడంలేదు అందుచేత గ్రామస్థులమధ్య సహకారభావాన్ని అత్మ విశ్వాసాన్ని పురికొల్పి ప్రోత్సహించే ఉద్దేశంతో యితర గ్రామాలకు మార్గదర్శిగా వుండేవిధంగా ప్రతిజిల్లాలోను కొన్ని గ్రామాలను సక్రమమైన ప్లానింగుతో అభివృద్ధి పరచడానికి సంకల్పించబడింది ఈ పథకాన్ని అమలు పరచడంకోసం అనంతపురం ఖమ్మం గుంటూరు జిల్లాలు ఒక్కొక్కదానిలో రెండేసి గ్రామాలచొప్పున ప్రయోగాత్మకంగా అభివృద్ధి పరచేందుకు ఇదివరకే ఎంపిక చేయబడినాయి. మనదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఇదే ప్రథమం ఈ ప్రయోగానికి సంబంధించిన పరిశీలన జరిగినతరువాత ఈపథకాన్ని తగు కాలంలో ఇతరజిల్లాలకుకూడ విస్తరించడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ హౌసింగు బోర్డు

శ్రేయోరాజ్యంలో నీడున్నిని ఎక్కువ కుటుంబాలకు గృహవసతిని కల్పించడం చాలా అవసరమనే విషయం అందరూ అంగీకరించిందే నానాటికి అధికమవుతూవున్న జనాభా పెరుగుతున్నదృష్టిలో వుంచుకొని హౌసింగుబోర్డును నెలకొల్పడం జరిగింది హౌసింగుబోర్డు స్వయం పరిపాలనాధికారంగల సంస్థ ఇందులో ఛైర్మన్‌తో సహా కొమ్మండుగుడు సభ్యులుంటారు ఈ బోర్డు నిర్వహణ అధ్యక్షులకు సమానమైన మొత్తాన్ని ఏటా ప్రత్యక్ష గ్రాంటుగా ఇస్తున్నది ఇదుగాను బడ్జెటులో రూ 3 40 000 కేటాయింపు జరిగింది

హౌసింగు బోర్డు 1-7-1960 తేదీన ఏర్పాటైంది, అప్పటినుంచి వివిధ గృహవసతి పథకాల క్రింద 2510 ఇళ్ళనిర్మాణాన్ని చేపట్టింది సంస్థ అందులో 1867 ఇళ్ళు ఇంతవరకు పూర్తి అయ్యాయి 643 ఇళ్ళ నిర్మాణం వివిధ దశలలో సాగుతూవున్నది పోతే పూర్తి అయిన 1867 ఇళ్ళలో 1702 ఇళ్ళు ఇదివరకే కేటాయింపబడ్డాయి కొత్తగా రైల్వేమండలం ఏర్పడడం కారణంగా రైల్వే ఉద్యోగులకోసం మిగిలిన 165 ఇళ్ళు ప్రత్యేకించడం జరిగింది ఇనిగాక పూర్వపు ఏటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డు నిర్మించిన 802 ఇళ్ళుకూడా కేటాయింపబడ్డాయి స్వల్పాదాయవర్గ గృహవసతి మధ్యాదాయ వర్గ గృహవసతి, మురికివాడల నిర్మూలన, తక్కువ ఖర్చు గృహవసతి పథకం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కిద్దరి ఇళ్ళ టూపీకరణ అభివృద్ధి పథకాలక్రింద ప్రభుత్వం నుంచి ఇంతవరకూ రూ 231 86 లక్షల మొత్తం తీసికొనడం జరిగింది ఈ మొత్తంలో రూ 219 86 లక్షలు 1964 డిసెంబరు చివర వరకు ఖర్చు అయ్యాయి మిగిలిన మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేటప్పటికి పూర్తిగా ఖర్చు అయ్యే అవకాశం వుంది.

1965 66 లో మధ్యాదాయ వర గృహవసతి పథకం క్రింద మల్లేపల్లిలో 62 సంజీవరెడ్డి నగరులో 28 మాదన్నపేటలో 50 ఇళ్ళు నిర్మాణం ప్రారంభించడానికి సంకల్పించబడింది ఇనిగాక పూపేకరణ అభివృద్ధి పథకం క్రింద కేటాయింపుగాని స్వల్పాదాయ మధ్యాదాయ వర్గ గృహవసతి పథకాల క్రింద ఇళ్ళు నిర్మించడానికి గాని ఈ రెండింటికిగాని సంజీవరెడ్డి నగర్‌లో 80 ప్లాట్లు అభివృద్ధి పరచడానికి ఉద్దేశించబడింది. అంతే గాదు స్వల్పాదాయ గృహవసతి పథకం క్రింద మల్లేపల్లిలో 189 మాదన్నపేటలో 120 సంజీవరెడ్డినగరులో తక్కువ ఖర్చుతో 80 ఇళ్ళ నిర్మాణం కూడా ప్రారంభించడానికి తలపెట్టడం జరిగింది.

మరోవిషయం ఏమిటంటే రూ 4 కోట్ల అందన ఖర్చుతో ముకరంజాహి రోడ్డుకు ఇరువైపుల ఏడుఅంతస్థుల భవనాలు నిర్మించడానికికూడా సంకల్పం వుంది వీటిలో షాపులు వినాసగృహాలు ఆఫీసులు వుంటాయి పోతే కుకట్ పల్లిలో నగరవాటిక నిర్మాణానికి కూడా ఈ బోర్డు ఉద్దేశిస్తున్నది ఇందుకోసం సుమారు 4 500 ఎకరాల భూమి సేకరించవలసి వున్నది. ఇందులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కాలనీకోసం 1000 ఎకరాల భూమి ఉద్దేశించబడింది. ఈ నగరవాటికవల్ల ఆ ప్రాంతంలో పెరుగుతూవున్న పరిశ్రమల అవసరాలు తీరతాయి

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యవర్గ విస్తృత సమావేశం ఈ నెల 21 వ తేదీన విజయవాడలో జరుగుతుంది జిలాకార్యదర్శులు ముఖ్యకార్యకర్తలు కూడా ప్రత్యేకంగా ఆహ్వానించబడినారు

ఫ్రాన్సునుండి గోధుమల దిగుమతి

రాజ్యసభలో సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 15

భారత ప్రభుత్వం ఫ్రాన్సునుండి కొన్ని గోధుమలను కొంటున్నదనీ యిది ఏప్రిల్ 15 లోపల భారతదేశం చేరగలదని రాజ్యసభలో ఆహారమంత్రి సి సుబ్రహ్మణ్యం అన్నారు

ఫ్రాన్సు ప్రభుత్వం భారత దేశానికి లక్షటన్నుల గోధుమలను దిగుమతి చెయ్యడానికి యిష్టపడి దనీ యీ దిగుమతులు వాయిదా చెల్లింపు ప్రాతిపదికపై జరుగుతున్న వనిగూడా ఆయన అన్నారు ఈవిషయానికి సంబంధించి సంప్రతింపులు జరుగుతున్నవని ప్రియం గోవిందరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నారు ఇతర దేశాలతో పోల్చినపుడు యీ గోధుమలు తక్కువఖర్చులోకే దిగుమతి అవుతాయని గూడా అన్నారు

అమెరికా ఫ్రాన్సు ఆస్ట్రేలియా కెనడాల నుండి దిగుమతి అయ్యే గోధుమలను ఉమ్మడిగా లెక్కగట్టి అమ్మడం జరుగుతుందనీ, నీ పాండే ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ ప్రాముఖ్యాన్ని ఇళ్ళ కొరతను దృష్టిలో వుంచుకొని హౌసింగుబోర్డును నెలకొల్పడం జరిగింది హౌసింగుబోర్డు స్వయం పరిపాలనాధికారంగల సంస్థ ఇందులో ఛైర్మన్‌తో సహా కొమ్మండుగుడు సభ్యులుంటారు ఈ బోర్డు నిర్వహణ అధ్యక్షులకు సమానమైన మొత్తాన్ని ఏటా ప్రత్యక్ష గ్రాంటుగా ఇస్తున్నది ఇదుగాను బడ్జెటులో రూ 3 40 000 కేటాయింపు జరిగింది

హౌసింగు బోర్డు 1-7-1960 తేదీన ఏర్పాటైంది, అప్పటినుంచి వివిధ గృహవసతి పథకాల క్రింద 2510 ఇళ్ళనిర్మాణాన్ని చేపట్టింది సంస్థ అందులో 1867 ఇళ్ళు ఇంతవరకు పూర్తి అయ్యాయి 643 ఇళ్ళ నిర్మాణం వివిధ దశలలో సాగుతూవున్నది పోతే పూర్తి అయిన 1867 ఇళ్ళలో 1702 ఇళ్ళు ఇదివరకే కేటాయింపబడ్డాయి కొత్తగా రైల్వేమండలం ఏర్పడడం కారణంగా రైల్వే ఉద్యోగులకోసం మిగిలిన 165 ఇళ్ళు ప్రత్యేకించడం జరిగింది ఇనిగాక పూర్వపు ఏటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డు నిర్మించిన 802 ఇళ్ళుకూడా కేటాయింపబడ్డాయి స్వల్పాదాయవర్గ గృహవసతి మధ్యాదాయ వర్గ గృహవసతి, మురికివాడల నిర్మూలన, తక్కువ ఖర్చు గృహవసతి పథకం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కిద్దరి ఇళ్ళ టూపీకరణ అభివృద్ధి పథకాలక్రింద ప్రభుత్వం నుంచి ఇంతవరకూ రూ 231 86 లక్షల మొత్తం తీసికొనడం జరిగింది ఈ మొత్తంలో రూ 219 86 లక్షలు 1964 డిసెంబరు చివర వరకు ఖర్చు అయ్యాయి మిగిలిన మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేటప్పటికి పూర్తిగా ఖర్చు అయ్యే అవకాశం వు